Visakha
Samacharam
MINI
FUNCTION HALL
@100P/5K
99487 49799

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారమ్

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 80 విశాఖపట్నం, 02 జనవరి 2024 మంగళవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

Site For Sale
4000 Sq. Yards
Site with mango tope in Madhurawada I.T.SEZ is for sale. East side 80 feet Road & West side 40 feet Road.
Cell : 8247526179

అవ్వ, తాతలకు ఈ నెల 3 నుండి 3వేల పింఛన్ : జగన్

ఏపీలో సార్వత్రిక ఎన్నికల వేడి పెరుగుతోంది. మరో రెండు నెలల్లో షెడ్యూల్ వెలువడే అవకాశం ఉన్నా ప్రస్తుత పరిస్థితుల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తన అస్త్రశస్త్రాలను సిద్ధం చేసుకుంటున్నారు. ఈ ఎన్నికల్లో విజయం సాధించడానికి అవసరమైన వ్యూహ, ప్రతివ్యూహాలను రూపొందించుకుంటున్నారు.

ఇందులో భాగంగా- రాష్ట్రంలో మరో సంక్షేమ కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నారు జగన్. ఇచ్చిన హామీని ఇచ్చినట్టే అమలు చేస్తామని, ఈ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదంటూ గతంలో పలు సందర్భాల్లో ప్రకటించిన ఆయన ఈ దిశగా మరో కీలక అడుగు ముందుకు వేయనున్నారు.

ఈ క్రమంలో అవ్వ, తాతలకు ఇచ్చిన హామీని నెరవేర్చబోతున్నారాయన. వైఎస్సార్ పింఛన్ కానుక కింద వారికి అందజేస్తోన్న మొత్తాన్ని 3,000 రూపాయలకు పెంచే కార్యక్రమాన్ని జగన్ లాంఛనంగా ప్రారంభించనున్నారు. దీనికోసం ఈ నెల 3వ తేదీన కాకినాడ జిల్లాలో పర్యటించనున్నారు.

బుధవారం ఉదయం 9.30 గంటలకు తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయం నుంచి గన్నవరం విమానాశ్రయానికి వెళ్తారు. అక్కడి నుంచి ప్రత్యేక విమానంలో కాకినాడకు చేరుకుంటారు. అక్కడి రంగరాయ మెడికల్ కాలేజ్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసే బహిరంగ సభకు హాజరవుతారు జగన్. వైఎస్ఆర్ పెన్షన్ కానుక పెంపు

(మిగతా 2లో)

కనకమహాలక్ష్మి కృపతోనే విశాఖ పురోగతి: స్వరూపానందేంద్ర స్వామి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖపట్నానికి ఉనికి లేని సమయంలోనే కనకమహాలక్ష్మి అమ్మవారు స్థానికంగా వెలిసిందని విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామి పేర్కొన్నారు. విశాఖ నగరం పురోగతి సాధించిందంటే అమ్మవారి కృపతోనే సాధ్యమైందని తెలిపారు. స్వరూపానందేంద్ర స్వామి కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయాన్ని సందర్శించారు. మార్గశిర మాసోత్సవాలలో పాల్గొని పంచామృతాలతో విశేష అభిషేకాలు నిర్వహించారు. విశాఖ శారదాపీఠం తరఫున పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా దేవస్థానం చేపట్టిన వేదనభలో మాట్లాడారు. అమ్మవారికి ఆగమాలతో కూడిన ఆరాధన జరుగుతున్నా, సుస్వరాలతో కూడిన వేద పారాయణ మధ్య భక్తులను అనుగ్రహిస్తున్న ఏకైక క్షేత్రం కనక మహాలక్ష్మి ఆలయమేనని చెప్పారు. మార్గశిర మాసంలో లక్షల్లో తరలివచ్చే భక్తులకు సౌకర్యాల కల్పనలో అధికారులు సఫలమయ్యారని

నేడు కశ్మీర్ అంశంపై అమిత్‌షా సమావేశం

కశ్మీర్ భద్రత విషయంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా బుధవారం కీలక సమావేశం నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. జమ్మూకశ్మీర్ ఎల్జీ మనోజ్ సిన్హా, సీఎస్, డీజీపీ, ఎన్ఎస్ఏ అజిత్ డోభాల్, కేంద్ర హోం శాఖ కార్యదర్శి అజయ్ భల్లా తదితరులం దరూ ఇందులో పాల్గొనుండటం గమనార్హం. ఇటీవల

(మిగతా 2లో)

మెట్రో మార్గాలు పొడిగిస్తాం : రేవంత్

మెట్రో ప్రాజెక్టు, ఫార్మా సిటీని రద్దు చేయడం లేదని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. 'MGBS నుంచి పాత బస్తీ మీదుగా శంషాబాద్ ఎయిర్ పోర్టుకు మెట్రోను పొడిగిస్తాం. అలాగే మియాపూర్ నుంచి రామచంద్రపురం వరకు, మైండ్ స్పేస్ నుంచి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వరకు పొడిగిస్తాం. గచ్చిబౌలి నుంచి మెట్రోలో విమానాశ్రయానికి వెళ్లేవారు ఉందరు. కొత్తగా ప్రతిపాదించే మెట్రో లైన్లు తక్కువ ఖర్చుతో పూర్తవుతాయి' అని తెలిపారు.

విశాఖ అత్యాచారం కేసు : బయటపడుతోన్న భయంకర నిజాలు

విశాఖ అత్యాచారం కేసులో వెలుగులోకి వస్తున్నాయి. ఒక్కరు, ఒక్కొక్కటిగా పాకింగ్ నిజాలు ఇద్దరు కాదు.. ఏకంగా 10 మంది. ఒకటి, రెండు సార్లు కాదు.. ఏకంగా అరు రోజులు.. విశాఖపట్నంలో బాధితురాలిపై అత్యాచారానికి పాల్పడ్డినట్టు విచారణలో గుర్తించారు పోలీసులు. అత్యాచారం కేసులో భయంకర విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. బాలికను ప్రేమపేరుతో ట్రాప్ చేసిన ఇమ్రాన్, అత్యాచారానికి పాల్పడ్డాడు. మనస్తాపానికి గురైన బాధితురాలు.. ఆత్మహత్య చేసుకునేందుకు బీచ్‌కి వెళ్లింది. అర్కే బీచ్‌లో టూరిస్ట్ ఫొటోగ్రాఫర్లు ఆమెను ట్రాప్ చేశారు. గదికి తీసుకెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డారు.

డిసెంబర్ 17 నుంచి 22 వరకు అఘాయిత్యానికి పాల్పడినవారిలో ఇప్పటివరకు పోలీసులు పదిమంది నిందితులను గుర్తించారు. అందులో కొంతమందిని అదుపులోకి తీసుకోగా పరారీలో ఉన్నవారు రూర్బాండ్ పారిపోయినట్లు గుర్తించి వారిని పట్టుకునేందుకు అక్కడకు వెళ్లింది ప్రత్యేక పోలీసు బృందం. అత్యాచార ఘటనలో బీచ్ ఫొటోగ్రాఫర్ల ప్రమేయం ఉన్నట్లు తేలడంతో అటువైపు

(మిగతా 2లో)

నింగిలోకి దూసుకెళ్లిన పీఎస్ఎల్వీ సీ-58

కొత్త సంవత్సరం ప్రారంభం వేళ షార్ మరో అరుదైన ఘనత సాధించింది. షార్ రాకెట్ ప్రయోగ కేంద్రం నుంచి పీఎస్ఎల్వీ సీ-58 రాకెట్ ప్రయోగం సక్సెస్ అయింది. సరిగ్గా 9.10 గంటలకు పీఎస్ఎల్వీ సీ-58 నిప్పులు చెరుగుతూ నింగిలోకి దూసుకుపోయింది. దీని ద్వారా అంతరిక్ష రహస్యాల కోసం ఎక్స్‌పోశాట్ రూపకల్పన. టెలిస్కోప్‌లా పనిచేస్తూ ఖగోళంలో బ్లాక్ హోల్స్, పాలపుంతలు, ఎక్స్ రే కిరణాలపై పరిశోధనకి ఉపయోగపడుతుంది.

కొత్త సంవత్సరం ప్రారంభం రోజున పీఎస్ఎల్వీ సిరీస్‌లో 60వ ప్రయోగం సక్సెస్ అయింది. షార్ రాకెట్ ప్రయోగ కేంద్రం నుంచి పీఎస్ఎల్వీ సీ-58 రాకెట్ ప్రయోగానికి ఆదివారం ఉదయం 8.10 గంటలకు కౌంటడౌన్ ప్రక్రియ ప్రారంభమైంది. ఈ రోజు పీఎస్ఎల్వీ సీ-58 నిప్పులు చెరుగుతూ నింగిలోకి దూసుకుపోయింది. కౌంట్ డౌన్ ప్రక్రియ 25 గంటల పాటు కొనసాగనుంది. 418 కిలోలు బరువు ఉండే ఎక్స్‌పోశాట్, కేరళ యూనివర్శిటీ విద్యార్థులు రూపొందించిన ఐదవ నానాశాట్‌లని శాస్త్రవేత్తలు రోదసిలోకి పంపారు.

భూ ఉపరితలానికి 650 కి.మీ ఎత్తులోని వృత్తాకార కక్ష్యలోకి శాటిలైట్లను పంపేలా డిజైన్ చేశారు. అంతరిక్ష రహస్యాల కోసం ఎక్స్‌పోశాట్ రూపకల్పన. టెలిస్కోప్‌లా పనిచేస్తూ ఖగోళంలో బ్లాక్ హోల్స్, పాల పుంతలు, ఎక్స్ రే కిరణాలపై పరిశోధనకి ఉపయోగపడుతుంది.

(మిగతా 2లో)

నేటి నుండి 2వ విడత జగనన్న ఆరోగ్య సురక్ష

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జిల్లాలో నేటి నుండి జగనన్న ఆరోగ్య సురక్ష (జెఎఎస్) రెండవ విడత కార్యక్రమం ప్రారంభం కానున్నట్లు జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లికార్జున తెలిపారు. జిల్లాలోని పట్టణ ప్రాంతాలతో పాటు అన్ని మండలాల్లో జనవరి 2 నుండి జూన్ 30వ తేదీ వరకు 24 వారాల పాటు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లుచేసినట్లు పేర్కొంటూ షెడ్యూల్ వివరాలను సోమవారం వెల్లడించారు జిల్లావ్యాప్తంగా 605 చోట్ల వైద్య శిబిరాలు నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందని, అందులో పట్టణ ప్రాంతంలో 551 శిబిరాలు, మండలాల్లో 54 చోట్ల ఆరోగ్య సురక్ష శిబిరాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఇందుకు సంబంధించిన కార్యచరణ సిద్ధం చేయడం జరిగిందని అన్నారు. ప్రతి మండలంలో ప్రతి మంగళ, శుక్రవారాల్లో రెండు శిబిరాలు,పట్టణ ప్రాంతంలో ప్రతి బుధ,గురు వారాల్లో రెండు ఆరోగ్య సురక్ష శిబిరాలు జరుగుతాయని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ మేరకు ప్రతి నెల 100 శిబిరాల వరకు నిర్వహించ నున్నట్లు చెప్పారు. ప్రతి వైద్య శిబిరం వద్ద నలుగురు వైద్యుల బృందం ఉంటుందని, అందులో ఇద్దరు స్పెషలిస్ట్ వైద్యులు కూడా ఉంటారని తెలిపారు. పట్టణ, గ్రామీణ ఆరోగ్య కేంద్రాల వద్ద జరుగు ఈ క్యాంపుల కోసం రిజిస్ట్రేషన్ కౌంటర్, హెల్త్ డెస్క్ లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ క్యాంపు లలో పట్టణ ప్రాంతాల్లో 72 రకాల వైద్య పరీక్షలను ఉచితంగా

(మిగతా 2లో)

7 నోటిఫికేషన్లు జారీ చేసిన ఏపీపీఎస్సీ

APPSC

అమరావతి, జనవరి 1: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వరుస ఉద్యోగ నోటిఫికేషన్లు ఇస్తోంది. ఇప్పటికే ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి ఏపీపీఎస్సీ ద్వారా వివిధ ఉద్యోగ ప్రకటనలు జారీచేసింది కూడా. డిసెంబర్ నెలలో ఏకంగా ఏడు ఉద్యోగ ప్రకటనలు వెలువరించింది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు 21,637 ఉద్యోగాల భర్తీ బాధ్యతను ఏపీపీఎస్సీకి అప్పగించింది. వీటిల్లో డిసెంబర్ 31వ తేదీ నాటికి 1,423 పోస్టుల భర్తీకి ప్రకటనలు విడుదల అయ్యాయి. మిగిలిన పోస్టులకు సంబంధించి ఉద్యోగ ప్రకటనలు కూడా విడుదల చేయాలని ఏపీపీఎస్సీ భావిస్తోంది. ఏపీపీఎస్సీ వెలువరించిన ఉద్యోగ ప్రకటనల వివరాలు ఇలా..

ఏయే పోస్టులకు నోటిఫికేషన్లు వచ్చాయంటే..

ఏపీపీఎస్సీ గ్రూప్-1 ద్వారా 81 పోస్టులకు నోటిఫికేషన్ విడుదలైంది. జనవరి 1 నుంచి జనవరి 21 వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరిస్తుంది. మార్చి 17న ప్రిలిమ్స్ పరీక్ష జరుగుతుంది.

ఏపీపీఎస్సీ గ్రూప్-2 ద్వారా 897 పోస్టులకు నోటిఫికేషన్ విడుదలైంది. డిసెంబర్ 21 నుంచి జనవరి 10

(మిగతా 2లో)

భారతీయ జనతా పార్టీ బీసీ సామాజిక చైతన్య సభ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): 7 జనవరి 24న బీసీ సామాజిక చైతన్య సభ పేరుతో భారతీయ జనతా పార్టీ బహిరంగ సభ నిర్వహించబోతుంది. ఈ సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయం విశాఖ పట్నంలో పాత్రికేయ సమావేశంలో బీసీ సామాజిక చైతన్య సభ ప్రకటన చేశారు. బిజెపి జిల్లా అధ్యక్షులు మేడపాటి రవీంద్ర రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రొంగల గోపి శ్రీనివాస్, మాజీ శాసన సభ్యులు విష్ణుకుమార్ రాజు, మాజీ శాసనమండలి సభ్యులు పివిఎన్ మాధవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశి విశ్వనాథ్ ఓబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లి శ్రీనివాస్ నాయుడు రాష్ట్ర కార్యదర్శి కంటుబుక్క శ్రీనివాస్ ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు వల్లిరెడ్డి శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయ మురళి ఇంకా ఓబిసి మోర్చా నాయకులు పాల్గొన్నారు. రొంగల గోపి శ్రీనివాస్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ బీసీ వ్యతిరేక విధానాలను నిలదీస్తూ భారతీయ జనతా పార్టీ బీసీ సామాజిక చైతన్య సభను నిర్వహిస్తుంది అని అన్నారు. 07 జనవరి న ఏఎస్ రాజా కళాశాల గ్రౌండ్లో నిర్వహించే ఈ సభ ద్వారా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం బీసీలకు చేసిన ద్రోహాన్ని ప్రజలకు తెలియజేస్తాం అని ఈ రాష్ట్రంలో వైసిపి పాలనలో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని బీసీ సమాజం వంచనకు మోసానికి గురైందని మేనిఫెస్టిలో ఎన్నికల ముందు పాదయాత్రలో బీసీల కోసం ఎన్నో హామీలు ఇచ్చి ఆ హామీలు తుంగలో తొక్కిన ఘనత వైసీపీకే దక్కుతుందన్నారు. జీరో బిసి బడ్జెట్ తో పాలన చేసిన ఏకైక ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం. 56 కార్పొరేషన్లను ఏర్పాటు చేసి ఒక్క కార్పొరేషన్ కి కూడా నిధులు ఇవ్వకుండా కార్పొరేషన్ చైర్మన్లు డైరెక్టర్లకు మెంబర్లకు విధులు కల్పించకుండా బీసీ సమాజాన్ని అవమానపరిచారు. బీసీ సబ్సిడీ రుణాలు నిలిపి వేశారు. బీసీ పారిశ్రామిక వ్యాపారులకు మూలధన రుణాలు సబ్సిడీ వడ్డీ రుణాలు ఇవ్వలేదు. బీసీ విద్యార్థులు విదేశీ విద్య రుణాలు ఇవ్వకుండా మోసం చేశారు. ఈ రోజున బీసీ సంక్షేమానికి బీసీల అభివృద్ధికి పనిచేయవలసినటువంటి బీసీ కార్పొరేషన్ ని నిర్వీర్యం చేశారు. అలాగే బీసీ విద్యార్థులకి తీరని ద్రోహం చేస్తూ శిక్షణ నైపుణ్య తరగతులు గాని అలాగే బీసీ స్టడీ

(మిగతా 2లో)

పూరీలో మొదలైన డ్రెస్ కోడ్

ఆలయ అడ్మినిస్ట్రేషన్ నిషేధించింది.

ఒడిశాలోని పూరీ జగన్నాథ ఆలయంలోకి ప్రవేశించాలనుకునే భక్తులకు ఆలయ నిర్వాహకులు డ్రెస్ కోడ్ తప్పనిసరి చేశారు. షార్ట్స్, బోర్డ్ జీన్స్, స్కర్టులు వేసుకొని వస్తే గుడిలోకి ప్రవేశం ఉండదు. దీంతో తొలిరోజు పురుషులు ధోతీలు, తువ్వాళ్లు ధరించగా మహిళలు చీరల్లో కనిపించారు. ఆలయ ప్రాంగణంలో గుట్కా, పాన్ నమలడంతో పాటు ప్లాస్టిక్, పాలిథిన్ వాడకాన్ని శ్రీజగన్నాథ



(మొదటి పేజీ తరువాయిలు)

అమ్మ, తాతలకు ఈ నెల 3 నుండి 3వేల పింఛన్ : జగన్

కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభిస్తారు. రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఈ బహిరంగ సభ ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. ముఖ్యమంత్రి కార్యక్రమాలను పర్యవేక్షించే లేళ్ల అప్పిరెడ్డి ఇప్పటికే రంగరాయ మెడికల్ కాలేజ్ గ్రౌండ్స్‌ను పరిశీలించారు. వేదిక నిర్మాణం, బహిరంగ సభ ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. ఉమ్మడి తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు ఈ సభలో పాల్గొనున్నారు.

నేడు కశ్మీర్ అంశంపై అమిత్‌షా సమావేశం

ఉగ్రదాడులు తీవ్రతరమవుతున్న నేపథ్యంలో జమ్మూకశ్మీర్ భద్రతను మరింత పటిష్ఠపరిచే అంశాన్ని ఈ సమావేశంలో చర్చించవచ్చని తెలుస్తోంది.

విశాఖ అత్యాచారం కేసు : బయటపడుతోన్న భయంకర నిజాలు

వెళ్లాలంటేనే ఉలిక్కిపడుతున్నారు టూరిస్టులు.

ప్రేమపేరుతో ఇమ్రాన్, అతని స్నేహితుడు షోయబ్ ట్రాప్ చేశారు. అర్కే బీచ్‌లో మాత్రం ఫొటోగ్రాఫర్ షరీఫ్ అలియాస్ చెర్రి బాధితురాలిని ట్రాప్ చేశాడు. బాధితురాలికి రాజుగా పరిచయం చేసుకున్నాడు. చెర్రికి హరీష్, నాగేంద్ర సహా మరికొంతమంది సహకరించారు. ఇమ్రాన్, షోయబ్ యూర్టాండ్ పారిపోయినట్లు తెలుస్తోంది. బాధితురాలిని తీసుకెళ్లి నిర్బంధించినట్టు గుర్తించిన మహిళా, ప్రియదర్శిని లాడ్జిల్లో సీసీ ఫుటేజీలను పరిశీలిస్తున్నారు పోలీసులు. కాగా, నిందితులపై పోలీసులు పోక్సో సహా పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

నింగిలోకి దూసుకెళ్లిన పీఎస్ఎల్వీ సీ-58 :

ఎక్స్‌పోశాట్ జిజ్ఞాసాలు అయిదేళ్లు. అంతరిక్షంలోని 50 కాంతి పుంజాలను ఈ ప్రయోగం ద్వారా పరిశీలిస్తారు. ఈ కాంతిపుంజాల్లో బ్లాక్‌హోల్, ఎక్స్‌రే జంట నక్షత్రాలు, యాక్టివ్‌గా ఉన్న పాలపుంత కేంద్రాలు, న్యూట్రాన్ స్టార్స్, నాన్ థర్మల్ సూపర్‌నోవా అవశేషాలు ఉన్నాయి. వాటిని ఈ శాటిలైట్ పరిశీలిస్తుంది. ఈ రాకెట్‌లో 480 కేజీల ఎక్స్‌పో శాట్ శాటిలైట్ ఉంది. దీన్ని రాకెట్.. భూమికి 500 నుంచి 700 కిలోమీటర్ల దూరంలో ఉన్న కక్ష్యలో ప్రవేశపెడుతుంది. ఎంతో తీక్షణమైన ఎక్స్ కిరణాల అధ్యయనానికి మొదటిసారిగా ఇస్రో ఈ పోలారిమెట్రి మిషన్ చేపడుతోంది. ఈ శాటిలైట్ 5 ఏళ్లు పనిచేస్తుంది. ప్రయోగం తరువాత 21 నిమిషాలకు ఎక్స్‌పోశాట్ నిర్ణీత కక్షలోకి చేరుకుంది. రాకెట్ లోని నాలుగో స్టేజ్ అయిన పీఎస్ 4 అక్కడి నుంచి దిగువ కక్ష్యకు వస్తుంది. ఇస్రో 2024లో చేసిన తొలి ప్రయోగం సక్సెస్ కావటంతో శాస్త్రవేత్తలను పలువురు ప్రముఖుల అభినందించారు.

నేటి నుండి 2వ విడత జగనన్న ఆరోగ్య సురక్ష

నిర్వహించడం జరుగుతుందని అన్నారు.పట్టణ ప్రాంతాల్లో 172 రకాల మందులను, గ్రామీణ ప్రాంతంలో 92 రకాల మందులను రోగులకు అందజేయనున్నట్లు వివరించారు.ప్రతి ఆశ,ఎఎన్ఎం లు ఇంటింటికి వెళ్లి అవగాహన కలిగించి ఎక్కువ మంది నమోదయ్యేలా చూడాలన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా కోరారు.

7 నోటిఫికేషన్లు జారీ చేసిన ఏపీపీఎస్సీ

వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరిస్తుంది. ఫిబ్రవరి 25న ప్రిలిమ్స్ పరీక్ష జరుగుతుంది.

ఏపీపీఎస్సీ 99 పాలిటెక్నిక్ లెక్చరర్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసింది. జనవరి 29 నుంచి ఫిబ్రవరి 18 వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరిస్తుంది. ఏప్రిల్/ మేలో పరీక్ష ఉంటుంది. ఏపీపీఎస్సీ 38 డీఈవో పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసింది. జనవరి 1 నుంచి జనవరి 29 వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరిస్తుంది. ఏప్రిల్ 13 న ప్రిలిమ్స్ పరీక్ష జరుగుతుంది. ఏపీపీఎస్సీ 21 ఏఈఈ ఇంజినీర్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసింది. జనవరి 30 నుంచి ఫిబ్రవరి 19 వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరిస్తుంది. ఏప్రిల్/ మేలో పరీక్ష ఉంటుంది.

ఏపీపీఎస్సీ 47 జూనియర్ లెక్చరర్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసింది. జనవరి 31 నుంచి ఫిబ్రవరి 20 వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరిస్తుంది. ఏప్రిల్/ మేలో పరీక్ష ఉంటుంది. ఏపీపీఎస్సీ 240 డిగ్రీ లెక్చరర్ లెక్చరర్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసింది. జనవరి 24 నుంచి ఫిబ్రవరి 13 వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరిస్తుంది. ఏప్రిల్/ మేలో పరీక్ష ఉంటుంది.

భారతీయ జనతా పార్టీ జీసీ సామాజిక చైతన్య సభ

సెంటర్లను గాని మూసి వేసే పరిస్థితి తీసుకొచ్చారు. సంక్షేమ హాస్టల్స్ లో నర్సెస సదుపాయాలు లేవు. ఏ రోజున బీసీల కోసం బీసీల పిల్లల భవిష్యత్తు కోసం ఒక్క కార్యాచరణ కూడా చేయకుండా బీసీలను ఉద్ధరించామని జగన్మోహన్ రెడ్డి చెప్పడం సిగ్గుచేటు అన్నారు. అలాగే బీసీ కమిషన్ ఏర్పాటు చేశారు కానీ ఆ బీసీ కమిషన్ కి చట్టబద్ధత చేయకుండా బీసీలను వంచన చేసిన ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం. ఏ విధంగా బిసి ల కోసం చట్టబద్ధత లేనటువంటి బీసీ కమిషన్ పనిచేస్తుందో జగన్ చెప్పాలి అన్నారు. బీసీల భూములకు రక్షణ లేదు. బీసీలపై దాడులు పెరుగుతున్నాయి. నిరోధించేటువంటి చట్టాలు లేవు ప్రశ్నించేటువంటి వ్యవస్థ లేదు. బీసీలకు అండగా నిలుస్తుంది అనుకొన్న బీసీ కమిషన్ కోరలు లేని కమిషన్ గా మిగిలినది. ఇటువంటి ప్రభుత్వం ని బీసీ సమాజం గతంలో ఎప్పుడూ చూడలేదు. కచ్చితంగా బీసీ సమాజం అంతా కూడా ఏకమవుతుంది. బీసీ కులాలని ఉప కులాలని వర్గాలుగా విభజించి వాళ్ళ మధ్య గోడలు కట్టి పాలన సాగిస్తున్న జగన్మోహన్ రెడ్డి నైజాన్ని ప్రజల ముందు చూపిస్తూ బీసీ సమాజాన్ని ఏకం చేసి ఈ రాష్ట్రంలో బీసీ నాయకుల్ని ఏకం చేసి బీసీ సమాజం అభ్యున్నతి కోసం పనిచేస్తున్నటువంటి వ్యక్తుల్ని బిసి విద్యార్థుల్ని యువతని అందర్నీ కూడా ఏకతాటిపైకి తీసుకువచ్చి పెద్ద ఎత్తున బీసీ సామాజిక చైతన్య సభ భారతీయ జనతా పార్టీ నిర్వహిస్తుంది. కేవలం ఈ రాష్ట్రంలో బీసీలకు ఏకైక రాజకీయ వేదిక భారతీయ జనతా పార్టీ కాబట్టి ఆంధ్రప్రదేశ్లో ఉన్న బీసి సమాజం బీసీ సామాజిక చైతన్య సభని విజయవంతం చేయడం ద్వారా మోడీ కి అండగా నిలిచి భాజపా తో కలసి రావాలని పిలుపునిచ్చారు.

కనకమహాలక్ష్మీ అమ్మవారి మార్గశిర ఉత్సవాలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో తేది.13-12-2023న ప్రారంభమైన మార్గశిరమాసోత్సవములు సందర్భంగా శ్రీ చక్రనవవర్ణార్చన, లక్ష్మీహారమం, వేదపారాయణ, సప్తశతీ పారాయణ, మహవిద్యాపారాయణ నిర్వహించుట జరిగినది.

ఈ రోజు అనగా తేది:01-01-2024న శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి త్రికాల పంచామృతాభిషేకం సేవలో 62మంది ఉభయదాతలు పాల్గొన్నారు. ఈ పూజ అనక్షి గల భక్తులు మార్గశిర లక్ష్మీవారంలలో రూ. 7500/- మరియు లక్ష్మీవారం మినహా మిగతా రోజులలో రూ. 2500/- చెల్లించి పూజలో పాల్గొనవచ్చును.

ఈ కార్యక్రమంలో ఆలయ ఉపకమీషనర్ & కార్యనిర్వహణాధికారిణి కె. శిరీష, సహాయ కార్యనిర్వహణాధికారి కె. తిరుమలేశ్వర రావు పాల్గొన్నారు.

ధర్మప్రచార మాసోత్సవాలు

తేది:19-12-2023 నుండి తేది:18-01-2024 వరకు నిర్వహించబడుచున్న ధర్మప్రచార మాసోత్సవాలలో భాగముగా నేడు అనగా తేది: 01-01-2024 రేపు అనగా ఏ. శ్రీధర్ రాజేశ్వరి, విజయనగరం వారిచే కూచిపూడి నృత్యం , కె. గాయత్రి, విశాఖపట్నం వారిచే భక్తి సంగీతం ఏర్పాటు చేయడమైనది. తేది: 02-01-2024న శ్రీ కళాధన మ్యూజిక్ , డాన్స్ అకాడమీ వారిచే కూచిపూడి నృత్యం ఏర్పాటు చేయడమైనది.

ధర్మప్రచారములో బాగంగా నేడు అనగా తేది:01-01-2024 సోమవారం శ్రీ అమ్మవారి ప్రచార రథము పద్మనాభ మండలం రెడ్డిపల్లి ఏరియా శేరికండం, పాట్నూరు గ్రామంలలో గ్రామ పెద్దలు మరియు అధిక సంఖ్యలో మహిళా భక్తులు నాదస్వర మంగళ వాయిద్యాలు మరియు ప్రచార రథములో వేంచేసియున్న శ్రీ అమ్మవారికి సుమారు 197 మందికి సామూహిక కుంకుమ పూజలు నిర్వహించడమైనది.

భక్తులకు ఉచిత అన్నదాన సౌకర్యం:-

మార్గశిరమాసోత్సవములు సందర్భముగా శ్రీ అమ్మవారిని దర్శించుకొను భక్తుల రద్ది దృష్ట్యా తేది.13-12-2023 నుండి తేది.11-01-2024 వరకు భక్తుల సౌకర్యార్థము ఉచిత అన్నదాన కార్యక్రమం కొత్త రోడ్డు పద్ద గల శ్రీ జగన్నాధ స్వామి వారి ఆలయ ప్రాంగణములో ఏర్పాటు చేయుట జరిగినది. అందులో బాగముగా ఈ రోజు అనగా తేది:01-01-2024న 2200మంది భక్తులకు ఉచిత అన్నప్రసాద వితరణ చేయుట జరిగినది.

నాదస్వర కచేరీ శ్రీ అమ్మవారి దేవస్థానం నందు మార్గశిరమాసోత్సవములలో బాగంగా తేది:02-01-2024న సాయంత్రం 6.30 ని..లకు శ్రీ అమ్మవారి దేవస్థానం మరియు ఇతర దేవాలయలకు చెందిన నాధస్వరం, డోలు మొదలగు విద్వాన్ లచే నాదస్వర కచేరీ నిర్వహించబడును.

శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారికి ఈ క్రింది పేర్కొన్న సమయములో పంచామృత అభిషేకములు జరుపబడుచున్నవి.

ఉదయం గం.. 5.00ల నుండి 6.00 గం..ల వరకు

మధ్యాహ్నం గం.. 11.30 ని..ల నుండి గం.. 12.30 ని..ల వరకు(ప్రతీ గురువారముల మినహా మిగిలిన రోజులలో)

సాయంత్రం గం.. 5.30 ని..ల నుండి గం.. 6.30 ని..లవరకు

పై పూజ సమయంలో శ్రీ అమ్మవారి దర్శనములు నిలుపుదల చేయబడును. కావున భక్తులు గమనించి దేవస్థానం వారితో సహకరించమనవి.

కొద్దిగా తగ్గిన ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ ధరలు

జనవరి 1, 2024 నుంచి ఎల్‌పీజీ వాణిజ్య సిలిండర్ ధరలు తగ్గడంతో వొకగా మారాయి. దీంతో హొటళ్లు, స్వీట్ షాపులు, పెళ్లిళ్లలోకి వినియోగించే 19 కేజీల సిలిండర్లు వ్యాపారులకు కొంత ఊరటను కలిగిస్తున్నాయి. ఈ క్రమంలో ప్రభుత్వ యాజమాన్యంలోని చమురు సంస్థ గ్యాస్ సిలిండర్ల ధరలను స్వల్పంగా తగ్గించాయి. దేశంలోని ముఖ్యమైన నగరాల్లో నేటి ధరలను పరిశీలిస్తే.. దిల్లీలో కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధరలు కేవలం రూ.1.5 మాత్రమే తగ్గింది. అలాగే ముంబైలో తగ్గిన కమర్షియల్ సిలిండర్ ధర నేటి నుంచి రూ.1708.50కి అందుబాటులోకి రానుంది.

మొత్తానికి కొత్త ఏడాది మొదటి రోజున గృహ వినియోగదారులకు మాత్రం గ్యాస్ ధరల విషయంలో ఎలాంటి ఉపశమనం లభించలేదని చెప్పుకోవచ్చు. దీనికి ముందు కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అలాగే ఉజ్వల వినియోగదారులకు ఆగస్టు మాసంలో డొమెస్టిక్ సిలిండర్లపై పెద్ద తగ్గింపును అందించింది. అలాగే దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలు పూర్తయ్యే వరకు గ్యాస్ భారం పెరగకుండా కేంద్రం చర్యలు కొనసాగిస్తుందని నిపుణులు చెబుతున్నారు. అలాగే త్వరలోనే పెట్రోల్, డీజిల్ ధరలు పైకం లీటరుకు రూ.4 నుంచి రూ.10 వరకు తగ్గించాలనే ఆలోచనలో మోదీ సర్కార్ ఉన్నట్లు తెలుస్తోంది.

జివిఎంసి యంత్రాంగానికి మేయరు శుభాకాంక్షలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ మేయర్ గొలగాని హరి వెంకట కుమారిని సోమవారం ఆరిలోవలోని తమ క్యాంపు కార్యాలయంలో కలిసిన పలువురు కార్పొరేటర్లు, కాంట్రాక్టర్లు, జీవీఎంసీ అదనపు కమిషనర్లు, ప్రధాన ఇంజనీరు, పట్టణ ప్రణాళిక అధికారి, ఇతర ఉన్నతాధికారులు, జోన్ల కమిషనర్లు, అధికారులు, సిబ్బంది, పలు సంఘాల ప్రతినిధులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ, అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు, జివిఎంసి అధికారులు ప్రజాప్రతినిధులు 2023వ సంవత్సరంలో జీవీఎంసీ ప్రగతి పథంలో నడిపేందుకు ఎంతో సహకరించారని, తద్వారా జివిఎంసి విశాఖ నగరం ఎంతో అభివృద్ధి చెందిందని, అలాగే 2024 లో కూడా జీవీఎంసీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందించి విశాఖ నగర పురోగతికి, అభివృద్ధికి పాటుపడాలని ప్రతి ఒక్కరికి మేయర్ విజ్ఞప్తి చేశారు.

సింహాద్రి నాథుడు మహిమాన్వితుడు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సింహాచలం శ్రీ వరహాలక్ష్మీ నృసింహ స్వామి అత్యంత మహిమాన్వితులని

మిజోరం గవర్నర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు

మిజోరం గవర్నర్ కంభంపాటి హరిబాబు అన్నారు. సింహగిరి పై భక్తులకు మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు మరింతగా కృషి చేయాలని అయన ఆకాక్షించారు.. నూతన సంవత్సరం సందర్భంగా సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు గవర్నర్ ను మర్యాదపూర్వకంగా కలుసుకొని శ్రీను బాబు సింహాద్రి నాథుడు జ్ఞాపిక బహూకరించి, శేష వస్త్రం అందజేశారు. ఈ సందర్భంగా సింహాచలం దేవస్థానంలో జరుగుతున్న అభివృద్ధి పనులు ఇతర అంశాలు గవర్నర్ హరిబాబు కు శ్రీను బాబు వివులముగా తెలియజేశారు. అలాగే విశాఖ జర్నలిస్టులతో తనకు ఉన్న అనుబంధాన్ని కూడా హరిబాబు జ్ఞప్తికి తెచ్చుకున్నారు. ఆనంతరం కలెక్టర్ మల్లికార్జున, జీవీఎంసీ కమిషనర్ సాయి కాంత్ వర్మ , ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ తదితరులను శ్రీనుబాబు కలుసుకుని సింహాద్రినాథుడు జ్ఞాపికలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ప్రతీ ఏటా పేద ముస్లింలను మక్కా యాత్ర కు పంపిస్తూ ఆదరిస్తున్న తెలుగుదేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్ నూతన సంవత్సరం సందర్భంగా పేద క్రిస్టియన్ ను జెరుసలాం యాత్రకు,పేద హిందువును కాశి యాత్రకు పంపించాలని నిర్ణయం తీసుకున్నారు.మీడియా కు విడుదల చేసిన ఒక ప్రకటనలో నూతన సంవత్సరం సందర్భంగా ఈ ఏడాది నుంచి అన్ని మతాల పేదలను వారివారి పుణ్య క్షేత్రాలకు పంపించాలని నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటనలో తెలిపారు. ఇప్పటివరకు ఆరుగురిని మక్కా యాత్రకు పంపించానని,ఈ ఏడాది నుంచి జెరూసలెం యాత్రకు వెళ్లే ఒక పేద క్రిస్టియన్ ను ఏళ్లె వేలరూపాయల సహాయం అందచేస్తానని తెలిపారు.పేద హిందువు కాశి యాత్రకు వెళ్లేందుకు పూర్తి ఆర్థిక సహాయం అందిస్తానని తెలిపారు.అన్నిమతాలు తనకు ఒక్కటేనని తెలిపారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధి పథంలో నడిపింది, అన్ని మతాలకు సరైన గౌరవం ఇచ్చి,అన్ని రకాల పదకాలతో ఆర్థికంగా, సామాజికంగా ఆదుకున్న ఏకైక నేత చంద్రబాబు నాయుడు అని కొనియాడారు.తాను జీవించినంత కాలం ప్రతీ ఏటా ఒక పేద ముస్లిం,ఒక పేద క్రిస్టియన్,ఒక పేద హిందువును మక్కా,జెరూసలెం,కాశీ యాత్రకు పంపుతానని నజీర్ ప్రకటనలో హామీ ఇచ్చారు.తమ పార్టీ నేతలు లబ్ధిదారులను ఎంపిక చేస్తారని తెలిపారు.

అన్నిమతాల పేదలను వారి వారి పుణ్య క్షేత్రాలకుపంపిస్తాను: మహమ్మద్ నజీర్

మంగళవారం 02-01-2024
శోభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం హేమంత ఋతువు
మార్గశిర మాసం

తిథి : బ. షష్టి మ. 2.30
నక్షత్రం : పుబ్బ ఉ. 0955
వర్జ్యం : ఉ. 08.51 ల 09.35

ఈ ఏడాది కూడా సమన్వయంతో ముందుకు వెళదాం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): గత సంవత్సరం లాగే ఈ ఏడాది కూడా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించాలని జిల్లా కలెక్టర్ రవి పట్టణ శెట్టి తనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అధికారులు ఉద్యోగులను ఉద్దేశించి అన్నారు. 2024 నూతన ఆంగ్ల సంవత్సర ప్రారంభం రోజు సోమవారం జిల్లాలోని ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఆదేవిధంగా జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి, జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి లకు కూడా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా రెవెన్యూ ఉద్యోగుల సంఘం, జిల్లా ఏఆర్వోల సంఘం, వివిధ ఉపాధ్యాయ సంఘాలు, ఆధ్యాత్మిక సంస్థలు జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ లను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): కోటి ఆశలు.. కొంగొత్త ఆశయాలతో ప్రజలు నూతన ఏడాదికి ఘనంగా స్వాగతం పలికారు. పాత ఏడాది మిగిల్చిన జ్ఞాపకాలతో సరికొత్త లక్ష్యాలతో కొత్త సంవత్సరంలోకి అడుగుపెడుతున్నామన్న సరదాతో చిన్నా పెద్ద అని తేడాలేకుండా ప్రజలంతా సంబరాల్లో మునిగిపోయారు. కొత్త ఏడాది అందరికీ శుభాలు కలగాలని ఆకాంక్షించారు. రాజధాని మొదలు పట్టణాలు, పల్లెల్లో యువత కేరింతలు కొట్టారు. 2023కి వీడ్కోలు.. 2024కి వెల్‌కమ్ చెబుతూ ఆనంద డోలికల్లో తేలిపోయారు. 'హ్యాపీ న్యూ ఇయర్' అంటూ కేకలు వేస్తూ కేకలు కట్‌చేసి ఆటపాటలతో ఎంజాయ్ చేస్తూ కొత్త సంవత్సరాన్ని నిండుమనసుతో ఆహ్వానించారు. మరోవైపు అర్ధరాత్రి వరకు మహిళలు ఉల్లాసంగా ఇళ్ల ముందు వాకిళ్లను రంగురంగుల ముగ్గులతో అందంగా తీర్చిదిద్దారు.ఈ సందర్భంగా అధికారులకు,ప్రజా ప్రతినిధులకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

2024నూతన సంవత్సర శుభాకాంక్షలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రజలకు ద్రోహం చేసే ప్రభుత్వాల స్థానంలో ప్రజలకు మేలుచేసే నూతన ప్రభుత్వాల ఏర్పాటుకు ఈ ఏడాది పునాదులుపడాలి. అన్యాయం, అసమానతలు, మోసాలకు వ్యతిరేకంగా జరిగే సంఘటిత ప్రజాపోరాటాలు విస్తృతం కావాలి. వివిధ తరగతులు తమ సమస్యలపై నిర్వహించే ఉద్యమాలతో ప్రభుత్వాలకు ముకుతాడువేయాలి. ప్రజలకు సామాజిక న్యాయం, ఉపాధి, విద్య, వైద్యం, ఆహారం, త్రాగునీరు, సాగునీరు, రహదారుల సౌకర్యాలు అందుబాటులోకి రావాలి. సిపిఎం పార్టీ అనకాపల్లి జిల్లా కమిటీ ప్రజలందరికీ 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తుంది.

విశాఖ సమాచారమ్

మంగళవారం 02-01-2024

మనో నిగ్రహం

అన్ని జన్మలలోకి మానవజన్మ ఉత్తమోత్తమమైనది.?

అటువంటి జన్మను పొందగలిగిన మనం అదృష్టవంతులం. ఈజన్మను సార్థకంచేసుకోవాలి కదా! ప్రతివ్యక్తికీ కొన్ని నియమ నిబంధనలు వుంటాయి. ఎటువంటి చికాకులు లేకుండా సక్రమమైన జీవితంగడపాలన్నా, ఆయురారోగ్యాలతో సుఖంగా జీవించాలన్నా కొన్నిధర్మాలను ఆచరించడం తప్పనిసరి.

అలాగే దైవభక్తి అనేది కూడా మనిషికి అవసరం. ప్రతిరోజూ కొంత సమయం దేవుడిని పూజించడానికి కేటాయిస్తే మంచిది. మనస్సు ప్రశాంతత పొందు తుంది. దైవధ్యానం అనేది ఆరోగ్యరీత్యా కూడా ఉత్తమం. పూర్వకాలం మహర్షులు, మునులు విపరీతమైన ధ్యానం చేసేవారు. వారు ఏవిధమైన చింతలు లేకుండా కోరికలు అనేవి లేకుండా ప్రశాంతంగా జీవించేవారు.

మనిషికి మనోనిగ్రహం అవసరం. దాన్ని పొందాలంటే ప్రతి రోజూ క్రమం తప్పకుండా ధ్యానం చేయడం అవసరం.

కళ్ళు,చెవులు,ముక్కు,నోరు జ్ఞానేంద్రి యాలు. మానవునికి ప్రపంచం ఏమిటో తెలుసుకోవడానికి ఉపయోగపడే సాధనాలివి. అలాగే కాళ్ళు, చేతులు కర్మేంద్రియాలు. ఇవి మనం కోరుకున్న దాన్ని పొందడానికి పనిచేసే పరికరాలు. ప్రకృతిలో అందమైన దృశ్యాలను చూడడానికి కళ్ళు ఆరాటపడతాయి.

శుభవార్తలను, మంచిమాటలను, ఇష్టం. అలాగే సువాసనలన్ను స్వచ్ఛమైన గాలిని పీల్చడానికి ముక్కు ఉపయోగపడు తుంది. నాలుకకు రుచులంటే అత్యంత ప్రీతి. జ్ఞానేంద్రియాలు, కర్మేంద్రియాలు మనకు ఎల్లప్పుడూ లోబడి వుండేటట్లుగా చూసుకోవాలి. ఇంద్రియ నిగ్రహం అవసరం. మనం ఇంద్రియాలకి లోబడి వుండకూడదు. ఇంద్రియాలు మన అధీనంలోనే వుండాలంటే మనసును ముందుగా మన అదుపులో వుంచు కోవాలి. మనస్సును నిలకడగా వుంచటం సాధ్యం కాదు.

అది చూసిన ప్రతి దానిని పొందాలని తాపత్రయ పడుతుంది. ఇంద్రియాలమీద పట్టిడి తెస్తుంది. దాంతో అనేకరకాల ఇబ్బందులు పడటం మామూలే! అలా కాకుండా మనోనిగ్రహం పొందాలంటే మనస్సును దైవధ్యానం మీద లగ్నం చేయాలి. అర్థంలేని ఆలోచనలు మనసును చుట్టుముడితే ఇష్ట దైవ నామాన్ని జపించాలి. అస్తమాటూ గుడికి వెళ్ళడానికి కుదరకపోయినా బాధపడాల్సిన పనిలేదు. మనసు భగవంతుడి మీద నిమగ్నం చేస్తే చాలు.

మనస్సు నిర్మలంగా వుంటే జ్ఞానం కలుగుతుంది. జ్ఞానం వల్ల మనోనిగ్రహం వస్తుంది. అంతేకాకుండా బాహ్య ప్రపంచంలో తిరగడం వల్ల, మంచి పుస్తకాలు చదవడం వల్ల, మంచి మాటలు వినడం వల్ల, మంచి వ్యక్తులతో మాట్లాడటం వల్ల మనకు తెలియని అనేక విషయాలు తెలిసి జ్ఞానం వస్తుంది. తెలివైనవాళ్ళు దేనికీ భయపడరు. ఎలాంటి పన్నైనాసరే దిగ్విజయంగా చేయగలుగుతారు. అంతేకాక ఇతరులతో మాట్లాడేప్పుడు సంయమనం పాటించగలుగుతారు.

నోరు మంచిదైతే ఊరు మంచిదనే సామెత కూడా వుంది. దీన్ని అర్థం చేసుకొని ఆచరణలో పెట్టేవారు చాలా తక్కువగా ఉంటారు. ఇంటికి వచ్చిన అతిథులను, స్నేహితులను ఆదరించి వారితో ఏవిధమైన పరుష వాక్యాలు పలకకుండా మంచిగా మాట్లాడాలి. అంతేగాని చీటికిమాటికి అబద్ధాలు, లేనిపోని గొప్పలు మాట్లాడ కూడదు. మనం ఆత్మీయంగా మాట్లాడితే అందరూ మనమంటే ఇష్టపడతారు. గౌరవిస్తారు మనమాటకు విలువిస్తారు.

అలాగే కోరికలు అనంతాలు. ప్రతి ఒక్కరికి కోరికలు ఉంటాయి. కొన్ని కోర్కెలు తీర్చుకోవచ్చు. మరికొన్ని తీర్చుకోవడానికి వీలుకాదు. ఆ కోర్కెలు ఎలా తీర్చుకోవాలా అని ఆలోచిస్తే పరిష్కారం లభించకపోగా కుటుంబంలో లేనిపోని గొడవలు రావచ్చు. భార్యాభర్తలు, పిల్లలతో ఆనందాన్ని పంచుకోలేం. స్నేహితులతో మాట్లాడలేం. ఏపనీ చేయబుద్ధికాదు. ఆకలి వేయదు. నిద్రపట్టదు. ఇన్ని బాధలు పడుతూ కోర్కెలను పెంచుకోవడం అనేది అవివేకం.

అధికమైన, తీరని కోర్కెలు కలగకుండా మనసును అదుపులో పుంచుకోవాలి. అందుకు దైవధ్యానమే సరైన మార్గం. జపం ఎంత ఎక్కువగా చేస్తే మనసులోని కోర్కెలు అంత త్వరగా తొలగిపోతాయి. మనసు ప్రశాంతంగా, బుద్ధి నిలకడగా వుంటుంది. బ్లడ్ ప్రెషర్, మధుమేహం, గుండెజబ్బులు, తలనొప్పులు మొదలైన రోగాలు కూడా దరిచేరవు.

నేటి యాంత్రిక జీవితాలలో రాత్రి చాలా పొద్దుపోయేవరకు మెలకువగా వుండటం, తెల్లవారాక ఎంత ఆలస్యంగా నిద్రలేస్తే అంత క్రమపద్ధాం, అంత గొప్పవారం అనుకునేవారు చాలామంది వున్నారు. ఆలస్యంగా నిద్రలేస్తే ఎంత నష్టమో గమనించాలి. పిల్లలైన, పెద్దవారైనా ఎవరైనా సరే తెల్లవారు జామునే నిద్రలేవడం ఆరోగ్యదాయకం. తెల్లవారు జామునే నిద్రలేచి బయట తిరుగుతూ పనులు చేసుకోవడం వల్ల నక్షత్రాల కాంతి శరీరానికి మెరుపునిస్తుంది.

ఏచే చల్లని గాలి శ్వాసకోశాలని శుభ్రపర్చడమేకాక రోజంతా ఆహ్లాదాన్నిచ్చే మానసిక ఆనందాన్ని కలగచేస్తుంది. ఉదయించే సూర్యకిరణాలు శరీరంపై పడటంతో ఎటువంటి చర్మవ్యాధులు రావు. తెల్లవారుజామునే లేవలేం, పనిచేయలేం అంటుంటారు చాలామంది. కానీ మనిషికి సాధ్యం కానిది ఏదీ లేదు కదా! మనసుంటే మార్గం ప్రతీదానికీ వుంటుంది. వారం రోజులు క్రమం తప్పకుండా తెల్లవారుజామునే నిద్రలేస్తే అదే అలవాటవుతుంది.

చీకటితోనే లేస్తే దైవధ్యానం చేసుకోవచ్చు. పనులు చేసుకొని, పిల్లలను చదివించవచ్చు, హడావుడి లేకుండా స్కూళ్ళకు పంపించి ఆరామాగా ఆఫీసులకు వెళ్ళవచ్చు.

విశాఖ తూర్పు నియోజకవర్గ పరిధిలో 9,12వార్డులో నాయకులు విశాఖ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు గారిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు **ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):**

యాదవ ఎంప్లాయిస్ సొసైటీ వనభోజన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ వంశీకృష్ణ్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఈరోజు శివాజి పార్క్ లో యాదవ ఎంప్లాయిస్ సొసైటీ ఆధ్వర్యంలో వనభోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ యాదవ ఎంప్లాయిస్ కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ గారు మాట్లాడుతూ రాజకీయంలో ప్రభుత్వ ఉద్యోగులు ఎంతో కీలక పాత్ర పోషిస్తారని అన్నారు. ఉద్యోగులందరిని కలిసే అవకాశం కల్పించిన YES టీం కమిటీకి పేరు పేరున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో యాదవ సంఘం పెద్దలు, ఉద్యోగులు, రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు.

జిల్లాలో సందడిగా నూతన సంవత్సర వేడుకలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): 2024 నూతన సంవత్సర వేడుకలు సోమవారం జిల్లాలో ఉత్సాహంగా సాగాయి. ప్రభుత్వ కార్యాలయాలు, క్యాంపు కార్యాలయాలు సందడిగా మారాయి. జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున ఆధ్వర్యంలో తన క్యాంపు కార్యాలయంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. రెవెన్యూ అసోసియేషన్ రూపొందించిన వార్షిక క్యాలెండర్ ను కలెక్టర్ ఈ సందర్భంగా ఆవిష్కరించారు. జిల్లాలోని ఉన్నతాధికారులు, సిబ్బంది, ఇతర ప్రముఖులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఏడాదిలో మరింత ఉత్సాహంగా పని చేయాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని ఉద్యోగులందరూ ఆకాంక్షించారు. జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ, జాయింట్ కలెక్టర్ కె.వీసీ. విశ్వనాథన్, జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, ఆర్డీవోలు హుస్సేన్ సాహెబ్, భాస్కర రెడ్డి, డీసీపీ శ్రీనివాసరావు, పలు సంస్థల నిర్వాహకులు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

అనంతరం కలెక్టరేట్ కు వచ్చిన జిల్లా కలెక్టర్ ను తన ఛాంబర్లో దివ్యాంగులు, నాలుగో తరగతి ఉద్యోగులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ క్రమంలో రెవెన్యూ అసోసియేషన్ తరపున కలెక్టరేట్ ఏవో ఈశ్వరరావు, వివిధ విభాగాల నూపరింటెండెంట్లు పాల్గొని కలెక్టర్ ను దుశ్శాలువా, పూలమాలలతో సత్కరించారు.

జిల్లా కలెక్టర్ ఏలుపునందుకొని పలువురు అధికారులు, సిబ్బంది జిల్లాలోని పేదల సహాయార్థం ఏర్పాటు చేసిన సంజీవని నిధికి విరాళాలు అందజేశారు. వారిని కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. ఈ నిధికి జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున తన తొలి విరాళాన్ని అందజేసి దాతృత్వాన్ని చాటుకున్నారు.

మొక్కనాటి వేడుకలు నిర్వహించిన జాయింట్ కలెక్టర్

జాయింట్ కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. పలువురు ఉన్నతాధికారులు కేసీసీ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో భాగంగా జాయింట్ కలెక్టర్ తన క్యాంపు కార్యాలయంలో మొక్కను నాటారు. జిల్లా రెవెన్యూ అధికారి, ఆర్డీవోలు, ఇతర విభాగాల ఉన్నతాధికారులు ఆయన్ని కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు.

వేడుకల్లో జిల్లాలోని వివిధ శాఖల ఉన్నతాధికారులు, రెవెన్యూ అధికారులు, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సందడిగా అధికారులు,నేతల ఇళ్ళు,పార్టీ కార్యాలయాలు

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): 2024 నూతన సంవత్సర సంబరాలు అంబరాన్నంటేలా మండలంలో యువత, విద్యార్థులు, అధికారులు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు, అన్నివర్గాల ప్రజలు జరుపుకోవడం కనిపించింది. సోమవారం పండగ వాతావరణంలో పల్లె పట్టణం అన్న తేడా లేకుండా యువత భాగస్వామ్యంతో వేడుకలు అట్టహాసంగా జరిగాయి. 2023కు వీడ్కోలు చెబుతూ 2024 నవత్సరానికి స్వాగతం పలకడానికి చిన్నాపెద్దా తేడాలేకుండా రోడ్లపైకి వచ్చారు.ఈ సందర్భంగా నియోజకవర్గ ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు,డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార్ వర్మలకి అచ్యుతాపురం మండలంలోని కొండకర్ల ఆవ వద్దకు నాలుగు మండలాల నాయకులు తరలివెళ్లి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన వాళ్లలో ఎంపీపీ బోడెపు గోవింద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డపు ఎర్రయ్యదొర,మున్సిపల్ వైస్ చైర్మన్ నాగేశ్వరరావు,వైసిపి రూరల్ అధ్యక్షులు కొల్లి త్రినాథ్,రేగుపాలెం గ్రామ సర్పంచ్ రాజానా మహాలక్ష్మి,ఉపాధ్యాయ సంఘ నేత విశ్వేశ్వరరావు,వైసీపీ నాయకులు సేనాపతి రాము,దాసరి కుమార్, గంధం శివ,నాయకుల ఇళ్ల వద్ద తమ పార్టీ కార్యకర్తలు వారి అభిమాన నాయకులకు పుష్ప గుచ్చాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం 2024 కేకును కట్ చేస్తూ శుభాకాంక్షలు తెలియస్తూ.. స్వీట్లు పంచిపెట్టారు. క్రైస్తవ సోదరులు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. హిందూదేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎన్నికల ఈ ఏడాదే రానుండటంతో రాజకీయనేతల ఇళ్ళు పలు పార్టీల కార్యాలయాలు నేతలు,కార్యకర్తలతో సందడి చేసాయి.నూతన సంవత్సర వేడుకల సంధర్భంగా పూలు, పళ్ళకు, ప్రత్యేక బహుమతులకు, బర్త్ డే కేకులకు డిమాండ్ పెరిగింది.

పేదలకు దుప్పట్లు, చీరలు పంపిణీ

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): నూతన సంవత్సరం సందర్భంగా కొణతాల సుబ్రహ్మణ్యం అప్పల నరసమ్మ ట్రస్ట్ ద్వారా ఆదినారాయణ మహిళా కళాశాల కస్పాండెంట్ కొణతాల రఘునాథ్ అధ్యర్యంలో గవరపాలెం సుబ్రహ్మణ్యం ఘాట్ వద్ద సోమవారం సుమారు 2000 మందికి పేద ప్రజలకు దుప్పట్లు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో. కొణతాల బాలసుబ్రమణ్యం, విల్లూరు గణేష్, కె ఎం నాయుడు, భీమర శెట్టి పెద్దవరా నూకరాజు, బుద్ధ శివ, బొడ్డేడ సంతోషం, బుద్ధ మనోహర్, సురిశెట్టి రాముడు, కొణతాల అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నూతన సంవత్సరాలు వేడుకలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): మండలంలోని మూలపేట గ్రామం లో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కోన. లక్ష్మణ ఆధ్వర్యంలో కార్మికులు నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముందుగా . కేక్ కటింగ్ చేసి సంబరాలు చేసుకున్నారు ఈ సందర్భంగా కోన. లక్ష్మణ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు సంక్షేమ బోర్డు నిర్వీర్యం చేసిన జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం పై కార్మికులు పోరాటలకు సిద్ధం కావలన్నారు అలాగే మున్సిపల్, అంగన్ వాడి, కార్మికులు సమస్యలు పరిష్కారం చేయాలని వారికీసమస్యలు పరిష్కారం అయ్యే వరుకు తాపీ మేస్త్రి సంఘం పూర్తి మద్దతుగా నిలుస్తుంది అన్నారు.కార్యక్రమం లో సంఘం అధ్యక్షులు చిన్ని. చిన్నపల్ల. నర్సింగరావు, గులివిందుల. రామునాయుడు,ఉప్పిలి. సత్తిబాబు, మారేడిపూడి. సత్యనారాయణ,శేలం శెట్టి. రమణ, ఆదినారాయణ, తోట. సత్తిబాబు పాల్గొన్నారు.

వైకుంఠవాసునిగా ఉపమాక వెంకన్న దర్శనం

నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలం ఉపమాక ఆలయంలో శ్రీవారు సోమవారం విశిష్ట అలంకరణలలో దర్శనమిచ్చారు. ఆలయంలో పాంచరాత్ర ఆగమశాస్త్రం ప్రకారం ధనుర్మాసోత్సవాలు గత కొన్ని రోజుల నుంచి వైభవంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగానే రావత్తు అధ్యయనోత్సవాలు చివరి రోజైన సోమవారం ఆలయ, ఆచార వ్యవహారాల మేరకు పరమపదం ఉత్సవం నిర్వహించారు. దీనిలో భాగంగా వైకుంఠ వాసునిగా స్వామివారిని అద్భుతంగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యాన్ని కల్పించారు. ఆలయ ప్రాంగణంలోనే పుణ్యకోటి వాహనంలో శేష పాన్పుపై, ఉభయదేవేరులు ఇరువక్కలా ఆశీనులవ్వగా, స్వామివారు వైకుంఠ వాసునిగా దర్శనమిచ్చారు. అనేక మంది భక్తులు వైకుంఠ వాసునిగా దర్శనమిచ్చిన స్వామిని దర్శించుకుని ఎంతగానో పులకించారు. ఆలయ ప్రధానార్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు, అర్చకులు సంకర్షణపల్లి కృష్ణమాచార్యులు, పీసపాటి శేషాచార్యులు, భాగవతం సాయి గోపాలాచార్యులు, నండూరి రాజ గోపాలాచార్యులు పూజా కార్యక్రమాలు చేసి, స్వామికి హారతులిచ్చారు. తదుపరి నమ్మాళ్వార్ ,రామానుజల వారిని నప్పరం వాహనంపై అలంకరించి తిరువీధి సేవ నిర్వహించడారు. దీంతో ఆలయంలో రావత్తు ఉత్సవాలు ముగినినట్టు అర్చకులు ప్రకటించారు.

ఘనంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు

నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): పాయకరావుపేట నియోజవర్గం నక్కపల్లి మండలం లో నక్కపల్లి గ్రామంలో నూతన సంవత్సర శుభాకాంక్షలు ఘనంగా నిర్వహించారు వేకువ జాము నుంచే మిత్రులు త్రేయాభిలాషులు బంధువులు నాయకులు పెద్దలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు వైసిపి కోఆర్డినేటర్ రాష్ట్ర కాపు కార్పొరేషన్ వేసిన రామకృష్ణ కు వైసీపీ శ్రేణులు ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు అభిమానులు వస్తూనే పుష్ప గుచ్చాలతో స్వీట్లు ఘనంగా అభిమానమును దాటుకున్నారు ఆతిథిలందరకు అల్పాహారాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రత్నం వైస్ ఎంపీపీలు నారాయణ రావు ఈశ్వరరావు జెడ్పిటిసి కాసులమ్మ సర్పంచ్ జయ రత్నకుమారి మండల పరిషత్ పాలనాధికారులు ఎంపీడీవో శ్రీనివాసరావు ఎంఈఓ నరేష్ ఇతర అధికారులు సచివాలయ అధికారులు మీది గ్రామాల నుంచి వచ్చిన సర్పంచులు ఎంపీటీసీలు ఏఎంసీ అధ్యక్షులు వైసీపీ నాయకులు పెద్దలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. జనసేన పార్టీ కార్యాలయంలో బోడపాటి శివ దత్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసుకుని జనసైనికులు అందరూ స్వీట్లు పంచుకుని పుష్ప గొచ్చములతో శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అప్పలరాజు గణేష్ ఆకేటి గోవిందరావు కృష్ణ శ్రీను తదితర నాయకులు మత్స్యకారు సోదరులు అనేకమంది పాల్గొన్నారు.

ఘనంగా శ్రీకృష్ణ పరమాత్మునికి పుష్పాభిషేకం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): గవరపాలెంలో శ్రీ గంగ పరదేశమ్మ భవాని భక్తుల ఆధ్వర్యంలో శ్రీ కనకదుర్గ అమ్మవారి చండీయాగ మహోత్సవాలు భాగంగా సోమవారం ద్వారకా ధీశుడు శ్రీకృష్ణ భగవానుడికి పుష్పాభిషేకం ఘనంగా జరిగింది. ఆధ్యాత్మిక కార్యక్రమం తింకించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. భక్తిశ్రద్ధలతో స్వామివారికి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో. ఉత్సవ కమిటీ అధ్యక్షులు కాండ్రేగుల శ్రీరామ్, మద్దాల శ్రీను,కే సుబ్బు, కే వెంకట, బీ వర, వి మహేష్, ఎం గోపి, బి అది, ఎం సుబ్బు, పీ యుగంధర్, కే సాంబ, బి గంగాధర్, డి కుమార్, కే శంకర్రావు, ఎం నగేష్,శ్రీ గంగ పరదేశమ్మఆశ్రమం భక్తులు, తదితరులు పాల్గొన్నారు

ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో ఈ డ్రింక్స్ తాగితే చాలు...!

మధుమేహ వ్యాధిగ్రస్తులు తినే ఆహారం మరియు త్రాగే పానీయాల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను అకస్మాత్తుగా పెంచుతాయి. ఇది స్ట్రోక్ మరియు గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతుంది.

ఉదయాన్నే సరైన పానీయాలు తాగడం ద్వారా, డీహైడ్రేషన్ ఉన్న రోగులు వారి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించవచ్చు. ఆరోగ్యకరమైన మార్నింగ్ డ్రింక్స్ వారికి చాలా అవసరం. అలాగే, ఇవి వివిధ ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి.

మీకు మధుమేహం ఉన్నా, లేకపోయినా, ఆరోగ్యకరమైన ఆహారాన్ని తినడం మీ ఆరోగ్యానికి ఎల్లప్పుడూ మంచిది. కానీ మధుమేహ వ్యాధిగ్రస్తులు తమ రక్తంలోని చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుకోవడంలో ఎక్కువ శ్రద్ధ వహించాలి. అందువల్ల, మధుమేహం ఉన్నవారి ఆహారంలో ఎక్కువగా పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు మరియు తక్కువ కొవ్వు పాల ఉత్పత్తులు ఉండాలి.

వారు స్వీట్లు మరియు రెడ్ మీట్‌కు దూరంగా ఉండటం మంచిది. మధుమేహ వ్యాధిగ్రస్తులు ఉదయం పానీయాలు తాగడం ద్వారా వారి రోజును ఆరోగ్యంగా ప్రారంభించవచ్చు.

మీకు డయాబెటిస్ ఉన్నట్లయితే, మీ రోజును కొన్ని గ్రీట్ మార్నింగ్ డ్రింక్స్‌తో ప్రారంభించడం మంచిది. ఇవి మీ బ్లడ్ షుగర్ లెవల్స్ ను తగ్గించి మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. అయితే వీటిని మీ రోజువారీ ఆహారంలో చేర్చుకునే ముందు మీరు మీ ఆరోగ్య సంరక్షణ నిపుణులను సంప్రదించాలి.

నిమ్మకాయతో వేడి నీరు: ఒక గ్లాసు గోరువెచ్చని నీటిలో కొద్దిగా నిమ్మరసం కలుపుకుని తాగండి. ఈ పానీయం నిర్విషీకరణలో సహాయపడుతుంది మరియు బరువు నిర్వహణలో సహాయపడుతుంది.

అలాగే మధుమేహ వ్యాధిగ్రస్తులకు కూడా ఇది మేలు చేస్తుంది.

దాల్చిన చెక్క టీ: దాల్చిన చెక్క ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరుస్తుంది. కాబట్టి మీరు త్రాగే టీలో దాల్చిన చెక్కలను లేదా పొడిని కలపవచ్చు. ఇవి మీ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి.

సీతాఫలం రసం: సాధారణంగా డీహైడ్రేషన్ ఉన్న రోగులకు సీతాఫలం తినాలని నిపుణులు సిఫార్సు చేస్తున్నారు. కాంటాలోప్ ఇన్సులిన్ చర్యను అనుకరించే సమ్మేళనాలను కలిగి ఉంటుంది. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి. అందుకని ఉదయాన్నే పరగడుపున సీతాఫలం రసాన్ని తీసుకోవడం వల్ల ఎంతో మేలు జరుగుతుందని నిపుణులు సూచిస్తున్నారు.

మెంతి నీరు: మెంతికూరలో కరిగే ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయపడుతుంది. మెంతి గింజలను రాత్రంతా నీటిలో నానబెట్టి, ఉదయాన్నే ఆ నీటిని తాగాలి. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది మరియు మీ జుట్టు ఆరోగ్యానికి అద్భుతాలు చేస్తుంది.

ఉసిరి రసం: ఇండియన్ గూస్బెర్రీ అని కూడా పిలువబడే ఉసిరికాయలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది రక్తంలో చక్కెరను నిర్వహించడానికి మరియు రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి సహాయపడుతుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులకు జామకాయ చాలా ముఖ్యమైనది.

కలబంద రసం: కలబంద చర్మానికి మంచిది మరియు గాయాలకు సహాయపడుతుంది. ఇది మీ చర్మం మరియు జుట్టు ఆరోగ్యాన్ని కాపాడుతుంది మరియు రక్తంలో చక్కెరను తగ్గించే ప్రభావాన్ని కలిగి ఉంటుంది. కాబట్టి ఖాళీ కడుపులో కొద్ది మొత్తంలో కలబంద రసాన్ని తాగడం వల్ల బ్లడ్ షుగర్ నియంత్రణలో ఉంటుంది.

తులసి టీ: తులసి ఆకుల్లో యాంటీ డయాబెటిక్ గుణాలు ఉన్నాయని తెలిసింది. కాబట్టి తాజా తులసి ఆకులను టీలో చేర్చుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి.

ఆకుపచ్చ స్మూతీస్: ఆరోగ్యకరమైన స్మూతీని తయారు చేయడానికి ప్రోటీన్ పౌడర్‌తో కాలే లేదా బచ్చలికూర వంటి ఆకుపచ్చ కూరగాయలను ఉపయోగించండి. ఇది మిమ్మల్ని హైడ్రేటెడ్‌గా ఉంచుతుంది మరియు అదనపు ఫైబర్ మరియు పోషకాలను అందిస్తుంది.

ఖాళీ కడుపుతో, ఈ పానీయాల ప్రభావం పెరుగుతుంది. ఎందుకంటే వాటి శోషణకు అంతరాయం కలిగించే ఇతర ఆహారాలు వ్యవస్థలో లేవు. శరీరం పోషకాలు మరియు సమ్మేళనాలను మరింత సమర్థవంతంగా గ్రహిస్తుంది, ఇది మెరుగైన రక్తంలో చక్కెర నియంత్రణకు దారితీస్తుంది.

మధుమేహ వ్యాధిగ్రస్తులు నివారించాల్సిన పానీయాలు: సాధారణ సోడా మరియు తీపి టీ వంటి చక్కెర పానీయాలు మీ ఆహారం నుండి తొలగించబడాలి. అవి రక్తంలో చక్కెర స్థాయిలు త్వరగా పెరగడానికి కారణమవుతాయి. ఈ పానీయాలలో ఖాళీ కేలరీలు ఎక్కువగా ఉంటాయి మరియు చాలా తక్కువ పోషక విలువలను అందిస్తాయి. మధుమేహ వ్యాధిగ్రస్తులు దూరంగా ఉండవలసిన కొన్ని పానీయాలు ఉన్నాయి.

మద్యం: అధిక ఆల్కహాల్ తీసుకోవడం కొన్ని సందర్భాల్లో రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతుంది. అలాగే, ఇవి మీ మధుమేహం మందులతో జోక్యం చేసుకోవచ్చు. మితంగా మద్యం సేవించడం మరియు మార్గదర్శకత్వం కోసం వైద్యుడిని సంప్రదించడం చాలా ముఖ్యం.

ఎనర్జీ డ్రింక్స్: ఎనర్జీ డ్రింక్స్ తరచుగా చక్కెర మరియు కెఫిన్‌తో నిండి ఉంటాయి. ఇది రక్తంలో చక్కెర మరియు మొత్తం ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలను కలిగిస్తుంది.

రుచిగల కాఫీ: జోడించిన సిరప్‌లు, చక్కెర మరియు క్రీమర్‌లతో కూడిన కాఫీ పానీయాలు అధిక కేలరీలు మరియు చక్కెరను కలిగి ఉంటాయి, దీని వలన రక్తంలో చక్కెర పెరుగుతుంది.

సహజమైన మరియు ప్రాసెస్ చేయని పానీయాలను ఎంచుకోవడం సాధారణంగా మధుమేహం నిర్వహణకు ఉత్తమ ఎంపిక. అలాగే రోజూ నీళ్లు ఎక్కువగా తాగాలి. ఎందుకంటే ఇది మీ రక్తంలో చక్కెర స్థాయిలను పెంచదు. హైడ్రేషన్ మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది.

మీకు ఈ అలవాట్లు ఉన్నాయా?



మన శరీరం మొత్తం ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో కిడ్నీ పాత్ర కీలకం. హార్మోన్లను తయారు చేయడం, ఎలక్ట్రోలైట్ సమతుల్యతను నియంత్రించడం మరియు రక్తం నుండి వ్యర్థాలు మరియు అదనపు ద్రవాన్ని ఫిల్టర్ చేయడం ద్వారా, మూత్రపిండాలు మొత్తం ఆరోగ్యాన్ని కాపాడతాయి.

మీకున్న అనేక అలవాట్ల వల్ల కిడ్నీ ఆరోగ్యం దెబ్బతింటుంది. నిర్జలీకరణం, లేదా తగినంత నీరు త్రాగకపోవడం, మూత్ర పిండాల పనితీరు మరియు ఆరోగ్యాన్ని అనేక విధాలుగా ప్రభావితం చేస్తుంది.

మూత్రపిండాలు రక్తం నుండి వ్యర్థ పదార్థాలను ఫిల్టర్ చేస్తాయి, ఎలక్ట్రోలైట్ స్థాయిలను నియంత్రిస్తాయి మరియు శరీరం యొక్క ద్రవ సమతుల్యతను నిర్వహిస్తాయి. కిడ్నీలు వివిధ రకాలుగా ప్రభావితమవుతాయి. కిడ్నీ ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే సాధారణ సమస్యలు ఏమిటో తెలుసుకుందాం.

పెయిన్ కిల్లర్స్ ఎక్కువ మోతాదులో తీసుకోవడం: ఆస్పిరిన్ మరియు ఇబుప్రోఫెన్ వంటి నాన్-స్టెరాయిడ్ యాంటీ ఇన్ఫ్లమేటరీ డ్రగ్స్ తరచుగా మరియు అధికంగా ఉపయోగించడం వల్ల మూత్రపిండాలు దెబ్బతింటాయి. వైద్యులు సూచించిన విధంగా ఈ మందులను తీసుకోవడం మరియు ఏవైనా దుష్ప్రభావాలు సంభవించినప్పుడు వైద్య సలహా తీసుకోవడం చాలా ముఖ్యం.

తగినంత హైడ్రేషన్ లేకపోవడం: తగినంత నీరు తాగకపోవడం వల్ల డీహైడ్రేషన్ వల్ల మూత్రపిండాలు దెబ్బతింటాయి. మూత్ర పిండాలు ఉద్దేశించిన విధంగా పనిచేయడానికి తగినంత ఆర్ద్రీకరణను నిర్వహించడం చాలా ముఖ్యం. డీహైడ్రేషన్ వల్ల మూత్ర ఉత్పత్తి తగ్గుతుంది. దీనివల్ల మూత్రం ఎక్కువగా కేంద్రీకృతమై కిడ్నీలో రాళ్ల ఏర్పడే అవకాశం ఉంది. యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్‌లు సాంద్రీకృత మూత్రం ద్వారా తీవ్రతరం అవుతాయి.

ఉప్పు ఎక్కువగా తీసుకోవడం: ఎక్కువ ఉప్పు తీసుకోవడం వల్ల రక్తపోటు లేదా రక్తపోటు పెరుగుతుంది, ఇది మూత్రపిండాల వ్యాధి ప్రమాదాన్ని పెంచుతుంది. ఆహారంలో ఉప్పును పరిమితం చేయడం వల్ల ఆరోగ్యకరమైన రక్తపోటు మరియు మూత్రపిండాల పనితీరును నిర్వహించడంలో సహాయపడుతుంది.

అధిక రక్తపోటు మరియు మధుమేహాన్ని నిర్మూలించడం: కిడ్నీ దెబ్బతినడం ప్రధానంగా అధిక రక్తపోటు వల్ల వస్తుంది. సాధారణ రక్తపోటు పర్యవేక్షణ మరియు మందులు లేదా జీవనశైలి మార్పుల ద్వారా మూత్రపిండాల ఆరోగ్యం నియంత్రించబడుతుంది. కాలక్రమేణా, అనియంత్రిత మధుమేహం మూత్రపిండాలు దెబ్బతింటుంది. మూత్రపిండాల ఆరోగ్యం రక్తంలో చక్కెర స్థాయిలను పర్యవేక్షించడం మరియు మధుమేహ నియంత్రణ ప్రణాళికకు కట్టుబడి ఉండటంపై ఆధారపడి ఉంటుంది.

ధూమపానం మరియు అధిక మద్యపానం: అధిక ఆల్కహాల్ తీసుకోవడం మూత్రపిండాల పనితీరును ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది. ఆల్కహాల్ వాడకాన్ని మితంగా నిర్వహించాలి మరియు కిడ్నీ సమస్యలు ఉన్నవారు దాని గురించి వారి వైద్యునితో మాట్లాడాలి. ధూమపానం చేసేవారికి కిడ్నీ వ్యాధి వచ్చే అవకాశం ఉంది.

మూత్రం నిలుపుదల: మూత్రాన్ని ఎక్కువసేపు ఉంచడం వల్ల కిడ్నీ వ్యాధి మరియు మూత్ర నాళాల ఇన్ఫెక్షన్లు మరింత తీవ్రమవుతాయి. మీ శరీరం యొక్క మూత్ర సంకేతాలపై త్వరగా పని చేయడం ముఖ్యం. మూత్రాన్ని తరచుగా నిలుపుదల చేయడం వల్ల మూత్రాశయం విస్తరిస్తుంది.

ఇది చివరికి మూత్రాశయం సంకోచించే సామర్థ్యాన్ని తగ్గిస్తుంది, ఇది మూత్ర ఉత్పత్తిని ప్రభావితం చేస్తుంది. మూత్రాన్ని నిలుపుదల చేయడం వల్ల మూత్రపిండాలు బాధాకరంగా ఉంటాయి. ఇది చివరికి కిడ్నీ సమస్యలకు దారి తీస్తుంది.

జుట్టు పొడవుగా పెరగాలంటే?

గతంలో అమ్మమ్మ మరియు అమ్మలు అందరూ పొడవాటి నల్లటి జుట్టు కలిగి ఉన్నారు. ఇది ఎలా అని మీరు ఎప్పుడైనా ఆలోచించారా? స్త్రీలందరికీ జుట్టు మీద కోరిక ఉంటుంది. ఏ వయసులోనైనా మహిళలు పొడవాటి, మందపాటి, మెరిసే జుట్టు కలిగి ఉండాలని కోరుకుంటారు.

మీ జుట్టును జాగ్రత్తగా చూసుకోవడానికి మీరు ఉత్తమమైన ఉత్పత్తిని కనుగొనాలి. సహజ పదార్థాలు మీ జుట్టుకు అద్భుతాలు చేస్తాయి మరియు ఎటువంటి దుష్ప్రభావాలను కలిగించవు. సరైన హెయిర్ కేర్ ప్రొడక్ట్‌ను కనుగొనడం అనేది ఎప్పటికీ అంతం లేని అన్వేషణలా అనిపించవచ్చు. కానీ, మీరు ఇంట్లో ఉండే కరివేపాకును ఉపయోగించవచ్చు.

ఇంట్లో తయారుచేసిన కరివేపాకు వేప హెయిర్ ఆయిల్ జుట్టు కుదుళ్లను బలోపేతం చేయడానికి, జుట్టు రాలడాన్ని తగ్గించడానికి, జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడానికి మరియు అకాల బూడిదను నివారించడానికి ఉపయోగించవచ్చు. ఈ నోరూరించే నూనెను సులభంగా ఎలా తయారు చేయాలో ఈ కథనంలో తెలుసుకోండి.

మార్కెట్‌లోని అనేక రకాల ఉత్పత్తుల మధ్య, కొన్నిసార్లు, బామ్మగారి ఇంటి నివారణల కోసం వెళ్లడం అత్యంత ప్రభావవంతమైనది. కాబట్టి, మీరు జుట్టు రాలడంతో అలసిపోయినా లేదా మీ జుట్టు ఆరోగ్యాన్ని పెంచుకోవాలనుకున్నా, ఇంట్లో తయారుచేసిన నూనె మీకు పరిష్కారం కావచ్చు.

అత్యంత పోషకమైన ఎంపికలలో ఒకటి కరివేపాకు జుట్టు నూనె. ఈ అద్భుతమైన హెయిర్ ఆయిల్‌ని ఇంట్లో సులభంగా మరియు సమర్థవంతంగా ఎలా తయారు చేయాలో ఇప్పుడు మీకు తెలుసు.

జుట్టుకు కరివేపాకు వల్ల కలిగే ప్రయోజనాలు: భారతదేశానికి చెందినది, శతాబ్దాలుగా ఆయుర్వేద ఔషధం మరియు భారతీయ వంటలలో కరివేపాకులను ప్రధానమైనదిగా ఉపయోగిస్తున్నారు. అవి ఆహారాలకు ప్రత్యేకమైన రుచిని జోడించడమే కాకుండా, జుట్టు ఆరోగ్యానికి మేలు చేసే పోషకాలతో నిండి ఉంటాయి.

కరివేపాకులో యాంటీ ఆక్సిడెంట్లు, ప్రోటీన్లు, బీటా కెరోటిన్ మరియు అమినో యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి వెంట్రుకల కుదుళ్లను పటిష్టం చేసి జుట్టు రాలడాన్ని తగ్గిస్తాయి. అదనంగా, అవి జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడంలో మరియు జుట్టు అకాల బూడిదను నివారించడంలో గొప్పగా పనిచేస్తాయి.

ఇంట్లోనే కరివేపాకు జుట్టు నూనెను ఎలా తయారు చేసుకోవాలి? జుట్టుకు పోషణనిచ్చే కరివేపాకు నూనెను తయారు చేయడానికి, మీకు కొన్ని తాజా కరివేపాకు మరియు ఒక కప్పు కొబ్బరి నూనె అవసరం. బాణలిలో కొబ్బరి నూనె వేడి చేసి కరివేపాకు వేయాలి.

15-20 నిమిషాలు ఉడకనివ్వండి, నూనెను చల్లబరుస్తుంది మరియు ఆకులను విస్మరించండి. ఇప్పుడు కరివేపాకు హెయిర్ ఆయిల్ ఉపయోగించడానికి సిద్ధంగా ఉంది.

కరివేపాకు నూనె ఎలా అప్లై చేయాలి: ఇంట్లో తయారుచేసిన కరివేపాకు నూనెను మీ జుట్టు మరియు తలపై బాగా అప్లై చేసి, కొన్ని నిమిషాల పాటు మృదువుగా మసాజ్ చేయండి మరియు కనీసం ఒక గంట తర్వాత మీ జుట్టుకు షాంపూతో తలస్నానం చేయండి.

ఉత్తమ ఫలితాల కోసం, వారానికి రెండు నుండి మూడు సార్లు ఉపయోగించడం మంచిది. ఇది పూర్తిగా సహజమైనది. కాబట్టి మీ జుట్టుకు హాని కలిగించే కఠినమైన రసాయనాల గురించి మీరు చింతించాల్సిన అవసరం లేదు.

జీర్ణక్రియ మెరుగుపడాలంటే రోజూ ఈ ఫుడ్స్ తింటే చాలు

జీర్ణక్రియ అనేది పూర్తిగా మనం తినే ఆహార పదార్థాలను బట్టి ఉంటుంది. ఆధునిక బిజీ ప్రపంచంలో జంక్ ఫుడ్, ఫాస్ట్ ఫుడ్స్ కారణంగా తలెత్తే అనారోగ్య సమస్యలన్నీ జీర్ణక్రియ సంబంధమైనవే. కొన్ని రకాల ఆహార పదార్థాలను డైట్‌లో చేర్చుకోవడం ద్వారా ఈ సమస్యకు చెక్ చెప్పవచ్చు.

మనిషి శరీరంలో అనారోగ్యమైనా, ఆరోగ్యమైనా కేంద్ర బిందువు కడుపు. తినే ఆహారం ప్రాసెస్ అయ్యేది చేరేది అక్కడికే కాబట్టి. అందుకే జీర్ణక్రియ సక్రమంగా ఉంటే ఆరోగ్యం లక్షణంగా ఉంటుంది. జీర్ణక్రియ సరిగ్గా లేకుంటే మలబద్ధకం, ఆకలి, గ్యాస్, ఎసిడిటీ, కడుపు నొప్పి వంటి పలు సమస్యలు ఎదురౌతుంటాయి. అయితే రోజూ ఉదయం పరగడుపున కొన్ని ఆహార పదార్థాలు తీసుకోవడం ద్వారా జీర్ణక్రియను మెరుగుపర్చుకోవచ్చు.

ప్రతిరోజూ ఉదయం కూరగాయల జ్యూస్ తాగడం వల్ల శరీరానికి కావల్సిన పోషకాలు కావల్సిన పరిమాణంలో లభ్యమౌతాయి. శరీరంలోని మలినాలు బయటకు తొలగిపోతాయి. ఫైబర్ కారణంగా జీర్ణక్రియ మెరుగుపడుతుంది. రోజూ నానబెట్టిన ఎండుద్రాక్షను ఉదయం ఖాళీ కడుపున తినడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఇమ్యూనిటీ కూడా పెరుగుతుంది.

రాత్రంతా నానబెట్టిన వాల్‌నట్స్, బాదం, పిస్తా, జీడిపప్పు, అవిశె గింజలు, గుమ్మడి గింజలు రోజుకొకటి చొప్పున మార్చుకుంటూ తింటుంటే ఆరోగ్యం మెరుగ్గా ఉండటమే కాకుండా జీర్ణ సంబంధిత సమస్యలు ఎదురుకావు. మెదడు ఆరోగ్యం కూడా వృద్ధి చెందుతుంది. బొప్పాయి కూడా చాలా మంది ప్రత్యామ్నాయం. ఇందులో ఉండే విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్ల వల్ల చర్మం హెల్థీగా మారుతుంది. దంతాలు, చిగుళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. ఇమ్యూనిటీ గణనీయంగా పెరుగుతుంది. నోటి పూత సమస్య పోతుంది. జీర్ణక్రియ బాగుంటుంది.

సోంపు అనేది కడుపులో ఉబ్బరం, గ్యాస్ సమస్యను అద్భుతంగా తగ్గిస్తుంది. అందుకే ప్రతిరోజూ భోజనం తరువాత కొద్దిగా సోంపు నోట్లో వేసి నమిలి తినడం వల్ల జీర్ణక్రియ సక్రమంగా ఉండటమే కాకుండా నోటి దుర్వాసన కూడా ఉండదు. ప్రతి రోజూ ఉదయం వేళ అరటి పండ్లు తినడం వల్ల బ్లడ్ షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. ఇందులో పెద్దమొత్తంలో ఉండే ఫైబర్ వల్ల డయాబెటిస్ అదుపులో ఉండటమే కాకుండా జీర్ణక్రియ బాగుంటుంది.

దగ్గు నుంచి ఉపశమనం ఇచ్చే వంటింటి చిట్కాలు

చలికాలం.. ఇన్ఫెక్షన్స్ మన మీద ఎక్కువగా దాడి చేసే కాలం. ఈ సీజన్ ఇంట్లో ఎవ్వరూ ఒకరు జలుబు, దగ్గు వంటి సమస్యలతో బాధపడుతూనే ఉంటారు. ఒక్కసారి ఇది ఇంట్లోకి ఎంటర్ అయిందంటే బయటకు వెళ్లడం ఎంతో కష్టం. అలాగని దీనికోసం కెమికల్స్ తో నిండిన టాబ్లెట్స్ కూడా వాడలేము. ఎందుకంటే మందులు వాడడం వల్ల తాత్కాలికంగా ఉపశమనం కలుగుతుందే తప్ప పూర్తిగా నివారించడం కుదరదు. అందుకే మీకోసం సులభంగా జలుబు ,దగ్గు వంటి సమస్యలను ఇంటి వద్ద నుంచే తగ్గించుకునే సులభమైన మార్గం.

మన వంటింట్లో ఎప్పుడు రెడీగా ఉండే అల్లం, మిరియాలు, లవంగాలు, పసుపు.. లాంటివి రోజు వాడడం వల్ల దగ్గు, జలుబు లాంటి ఎన్నో రెస్పిరేటరీ సమస్యలను అదుపులో పెట్టవచ్చు. మనం రోజు తీసుకునే టీ లో ఒక చిన్న ముక్క అల్లం చేర్చుకోవడం వల్ల.. పలు రకాల ఇన్ఫెక్షన్స్ ని దూరంగా పెట్టవచ్చు. అలాగే ప్రతి ఇంట్లో ఉండే తులసి చెట్టు ఆకులు రోజుకు నాలుగు ఐదు నేరుగా అయినా..లేదు టీ లో వేసుకొని అయినా తీసుకోవడం వల్ల శ్వాసకోశ సంబంధిత అన్ని సమస్యలు దూరం అవుతాయి.

మీకు మామూలు టీ బదులు గ్రీన్ టీ తాగే అలవాటు ఉంటే.. తులసి ,అశ్వగంధ, దాల్చిన చెక్క, లెమన్ ,జింజర్ ఇలా ఎన్నో రకాల ఫ్లేవర్స్ లో మార్కెట్లో గ్రీన్ టీ దొరుకుతుంది. వీటిలో ఏదైనా వైరైటీ రెగ్యులర్ గా తీసుకోవడం వల్ల ఈ సీజన్లో వచ్చే ఇన్ఫెక్షన్స్ ని దూరం పెట్టవచ్చు. మీకు రోజు పాలు తాగే అలవాటు ఉంటే అందులో చిటికెడు పసుపు వేసుకొని తాగడం మంచిది. పసుపులో ఉండే సహజమైన యాంటీ బ్యాక్టీరియల్ మరియు ఫంగల్ లక్షణాలు గొంతు నొప్పిని తగ్గించడంతోపాటు పలు రకాల ఇన్ఫెక్షన్లు మన దరి చేరనివ్వవు.

ఈ సీజన్ పిల్లల దగ్గర నుంచి పెద్దల వరకు వీలైనంతగా గోరువెచ్చట నీటిని తాగాలి. ఇలా చేయడం వల్ల జలుబు వచ్చే అస్కారం చాలా వరకు తగ్గుతుంది. మొండి దగ్గు ఇబ్బంది పెడుతుంటే.. కాస్త దాల్చిన చెక్క పొడిలో తేనె కలుపుకొని రోజుకు రెండు సార్లు తీసుకోవాలి. వీలైనంతగా అవిరి పడుతూ ఉండాలి. అలాగే రోజు ఫలితముకునేటప్పుడు పొద్దున పూట గోరువెచ్చని నీటిలో కళ్ళు ఉప్పు వేసుకొని బాగా గార్గిల్ చేయాలి. అవసరమైతే ఇందులో కాస్త పసుపు కూడా కలుపుకోవచ్చు. ఇలా చేయడం వల్ల ఈ సీజన్లో వచ్చే థ్రోట్ ఇన్ఫెక్షన్స్ మన దరి చేరవు.ఈ చిన్నపాటి చిట్కాలను పాటించడంతోపాటు మనం తీసుకునే ఆహారంపై ప్రత్యేకమైన శ్రద్ధ పెట్టాలి.

గ్యాస్ సమస్యతో బాధపడేవారు ఈ చిట్కాలు పాటించండి

చాలామంది గ్యాస్ సమస్యతో బాధపడుతుంటారు. కడుపు ఉబ్బరం, ఛాతి నొప్పి తదితర సమస్యలు గ్యాస్ సమస్యతోనే వస్తుంటాయి. ఇలాంటి వారు మన వంటింట్లో అందుబాటులో ఉండేవాటితోనే ఈ సమస్య నుంచి బయటపడొచ్చు. గ్యాస్ సమస్య రావడానికి ప్రధాన కారణం వేళకు ఆహారం తీసుకోకపోవడం.

మలబద్ధకం, పేగుల్లో సమస్య, మధుమేహం, కడుపులో అల్సర్లు, మితిమీరిన ఉపవాసాలు, అతిగా మద్యం సేవించడం వల్ల ఈ సమస్యలు వస్తుంటాయి. గ్లాసు గోరువెచ్చని పాలలో దాల్చిన చెక్క, తేనెలను ఒక టీ స్పూన్ మోతాదులో కలుపుకుని తాగితే ఈ సమస్య నుంచి విముక్తిపొందవచ్చు.

పుదీనా ఆకులను వేడినీటిలో మరగించి, ఒక టీ స్పూన్ తేనె కలుపుకుని తాగినట్టయితే గ్యాస్ సమస్య తగ్గిపోతుంది. భోజనం చేసిన తర్వాత 2 టీ స్పూన్ల వాములో కొద్దిగా ఉప్పు కలిపి తీసుకున్నట్టయితే గ్యాస్ సమస్యకు తక్షణ ఉపశమనం లభిస్తుంది. జీలకర్ర లేదా వాములను వేడి నీటిలో మరగించి అనంతరం వడకట్టి ఆ నీటిని తాగినట్టయితే గ్యాస్ సమస్య నుంచి విముక్తి పొందవచ్చు.

మాజీ మంత్రి బండారుకు శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ నాయకులు

పరవాడ, (విశాఖ సమాచారమ్): నూతన సంవత్సరం సందర్భంగా మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి కి. పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన పరవాడ గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు. సీనియర్ నాయకులు పైల సన్యాసిరావు మాస్టారు, తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పైల రామచంద్రరావు, మండల తెలుగు యువత అధ్యక్షులు పైల చిన అక్కునాయుడు, పరవాడ గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పైల సన్యాసినాయుడు, పిల్లా జగడేష్, రెడ్డి బుజ్జి , ఆటో జానీ, నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

మేయర్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన నమ్మి అప్పలరాజు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ నగర మేయర్ గెలిగాని హరి వెంకట కుమారి గెలిగాని శ్రీనివాస్ దంపతులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ రానున్న రోజుల్లో మరింత ఉన్నత పదవులు పొందాలని కోరుకుంటూ డాక్టర్ నమ్మి అప్పలరాజు యాదవ్ , భారతీయ యాదవ్ మహాసభ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు మరియు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మరియు అనకాపల్లి పార్లమెంటరీ నియోజకవర్గ అభ్యర్థి.

శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలిపిన వైకాపా నాయకులు

పరవాడ, (విశాఖ సమాచారమ్): మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ పైల అప్పలనాయుడు తనయుడు పెందుర్తి నియోజకవర్గ ప్రజల ఆత్మీయుడు, వైకాపా రాష్ట్ర సీఈసీ సభ్యులు, పరవాడ ఎంపీపీ పైల వెంకట పద్మా లక్ష్మి శ్రీనివాస్ కు పరవాడ వారి కార్యాలయంలో నియోజకవర్గ, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు , అధికారులు పుష్పగుచ్చాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

4వ జోన్‌లో బహిరంగ వేలము

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ 4వ జోన్ (సూర్యాబాగ్) పరిధిలోని సర్దార్ వల్లభాయ్ పటేల్ మార్కెట్ (పూర్ణ మార్కెట్) లోని అశిలు వసూలు చేయుటకు షరతులకు లోబడి అప్పగించిన తేది నుండి 31.03.2024 వరకు గుత్తకు ఇచ్చేందుకుగాను తేది 10.01.2024 ఉ.గం.11.00 లకు 4వ జోన్ సూర్యాబాగ్ కార్యాలయం నందు కమిషనరు వారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని బహిరంగ వేలం నిర్వహించబడు తుందని 4వ జోన్ జోనల్ కమిషనరు శివప్రసాద్ పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. కావున ఆసక్తి గల వ్యక్తులు లేదా సంస్థలు సదరు బహిరంగ వేలం నందు సంబంధిత ధృవ పత్రాలతో పాల్గొనవలసినదిగా తెలియజేయడమైనదని ఆయన తెలిపారు. పూర్తి వివరాల కొరకు 4వ జోన్ నందు కార్యాలయ పని వేళలలో పర్యవేక్షకులను సంప్రదించగల రని జోనల్ కమిషనరు తెలిపారు.

రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు : బూడి ముత్యాలనాయుడు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): రానున్న నూతన సంవత్సరం (2024) రాష్ట్రంలోని ప్రతి కుటుంబం ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెంది ప్రజలంతా నూతన సంవత్సరంలో ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో జీవించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, గత ఏడాది రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో అభివృద్ధిలో మైలురాయికి శ్రీకారం చుట్టామని, వచ్చే సంవత్సరం అభివృద్ధి, సంక్షేమ ఫలాలతో మరింత ఆశాజనకంగా వుంటుందని తారువలోని తన క్యాంపు కార్యాలయం నుండి పేర్కొన్నారు.

మత్స్యకారుల హామీలు నెరవేరుస్తామని రాతపూర్వకంగా ఇచ్చిన వారికే మద్దతు

పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం సముద్రతీరం వద్ద గల చింతకాయల ముత్యాలు బీచ్ గెస్ట్ హౌస్ లో తిక్కవాని పాలెం, ముత్యాలమ్మపాలెం, దిబ్బపాలెం, జాలారిపేట సమ్మంగిపాలెం గ్రామాల మత్స్యకారులు ఆదివారం రాత్రి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ ముత్యాలమ్మ పాలెం గ్రామ సర్పంచ్ చింతకాయల సుజాత ముత్యాలు అధ్యక్షతన జరిగిన ఈ సమ్మేళనంలో 5 గ్రామాల మత్స్యకారులు అధిక సంఖ్యలో హాజరై వారి వారి సమస్యలను చర్చించుకున్నారు. తిక్కవానిపాలెం, ముత్యాలమ్మపాలెం గ్రామ పంచాయతీలలో అభివృద్ధి కుంటుపడింది అని అందుకు కారణంగా పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ ఈ గ్రామాల అభివృద్ధి కి ఒక రూపాయి కూడా నిధులు మంజూరు చేయడం లేదని, మత్స్యకారుల గ్రామాలకు అభివృద్ధి కి సహకరించడం లేదని , అలాగే తిక్కవానిపాలెం లో పార్మసిటి మత్స్యకారలకు ఉపాధి కల్పిస్తామని ,ఉపాధి కల్పించలేదని, ముత్యాలమ్మపాలెం పంచాయతీ మత్స్యకారులకు పార్మసిటి లో 500 ఉద్యోగాలు రావలసి ఉంది 2019 అసెంబ్లీ ఎన్నికలలో తనకు ఎమ్మెల్యే గా ఓట్లు వేసి గెలిపిస్తే ,500 ఉద్యోగాలు అలాగే ప్రతి ఇంటికి ప్యాకేజి ఇస్తామని నమ్మించారు అతని మాటలు నమ్మి మత్స్యకారులు 1050 ఓట్లు భారి మెజారిటీతో గెలిపించారు . నేటికి ఎమ్మెల్యే పదవికాలం దాదాపు గా పూర్తి కావలిస్తూందని ఆ ఉద్యోగాలు ,ప్యాకేజి రాలేదు అలాగే గ్రామాలలో వీధి లైట్లు ,కాలువలు ,రోడ్డులు ,సముద్ర ఒడ్డున శ్మశానాలు ,మరియు ముత్యాలమ్మపాలెం మత్స్యకారులు ఎప్పుడూ నుంచో కోరుతున్న జట్టి నిర్మిస్తామని ఎమ్మెల్యే ఇదికూడా నెరవేర్చలేదు కాబట్టి రేపు రాబోయే ఎన్నికలలో ముత్యాలమ్మపాలెం ,500 ఉద్యోగాలు ప్యాకేజి ,తిక్కవానిపాలెం లో పార్మసిటి లో ఇంకా పర్మినెంట్ కావలసిన వాళ్ళు పర్మినెంట్ ఎవరు చేస్తారో , 500 ఉద్యోగాలు ఏ నాయుడు అయితే చేయించుగలడో రాతపూర్వకంగా అగ్రిమెంట్ ఎవరు అయితే ఇస్తారో , తిక్కవానిపాలెం ,ముత్యాలమ్మపాలెం, దిబ్బపాలెం ,జాలారిపేట ,సమ్మంగిపాలెం గ్రామాల అభివృద్ధి కి సహకరించి 2012 వ సంవత్సరం లో మత్స్యకాలు పోరాడి సాధించుకున్న పార్మాసిటి లో 500 ఉద్యోగాలు,ఎవరు అయితే , ఏ పార్టీ అయితే , ఉద్యోగాలు , ప్యాకేజ్ ఇప్పిస్తారో లేకుంటే, పార్మాసిటి నుండి ఒక్కొక్క మత్స్యకార కుటుంబానికి 10 లక్షల రూపాయల చొప్పున ప్యాకేజి ఎవరు అయితే ఇప్పిస్తారో ఆ పార్టీ నాయకుడికి ఏ పార్టీ అయిన పర్వాలేదు రాతపూర్వకంగా ఎవరు అయితే బాండ్ పేపరు రాసి ఇస్తారో ఆ నాయకుడుకి ఈ అయిదు గ్రామాల మత్స్యకారులు రాబోయే ఎన్నికలలో ఓట్లు వేసి గెలిపించాలని, ఆత్మీయ సమ్మేళనంలో ముత్యాలమ్మపాలెం, సర్పంచ్ చింతకాయల సూజాత ముత్యాలు ,తిక్కవానిపాలెం సర్పంచ్ చేపల మసేను , మండల కోఆప్షన్ సభ్యులు పైలపల్లి అప్పన్న ,మాజీ ఎంపిటిసి చింతకాయల అమ్మోరు, అందరూ సమక్షంలో ఈ ఆత్మీయ సమ్మేళనంలో ఈ అయిదు గ్రామాల ప్రజలు తీర్మానం చేశారు.

ఈ కార్యక్రమంలో తంతడి సర్పంచ్ సోదిపల్లి దేముడు, మాజీ ఎంపిటిసి చింతకాయల అమ్మోరు , వైస్ సర్పంచ్ సూరాడ పెంటయ్య ,వార్డు మెంబర్ లు అర్జిల్లి ప్రకాష్ , మాజీ కోఆపరేటివ్ బ్యాంకు డైరెక్టర్ సూరాడ ముత్యాలరావు, తిక్కాడ అమ్మోరు ,తిక్కాడ,నరసింగరావు ,చేపల దేముడు,మెరిగు చంద్రరావు ,చోదిపల్లి ముసిలినాయుడు సోదిపల్లి నూకరాజు ,గనగళ్ల నూకరాజు ,అర్జిల్లి అప్పారావు ,కోవిరి రాయుడు ,అర్జిల్లి సీమడు గారి మసేను ,సూరాడ దానుడు , అర్జిల్లి సోములు (దానుడు) చింతకాయల ముత్యాలు (పూజారి) చింతకాయల చోట్టయ్యా గారి ముత్యాలు , అర్జిల్లి అప్పారావు (చిరంజీవి) ఒలిశెట్టి తాతారావు సమ్మంగి సోమేశ్వరరావు ,ఒలిశెట్టి అప్పలరాజు ,కంబాల గురుజి ఉరుగుల ప్రసాద్ , కణితి చిననాయుడేష్ ,సమ్మంగి అప్పలరాజు తదితర నాయకులు మరియు మత్స్యకార కుల పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆదర్శ నగర్ హెల్పింగ్ హాండ్స్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మానవ సేవయే మాధవ సేవ అనే నినాదంతో 17వ వార్డు ఆదర్శనగర్ గ్రామంలో ఆదర్శనగర్ హెల్పింగ్ హాండ్స్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఘనంగా నిర్వహించబడింది. అందులో భాగంగా బి.పి,సుగర్,బాడీ చెకప్,కంటి పరీక్షలు మొదలగు అనేక రకమైన సమస్యలతో ఇబ్బంది పడుతున్న వారిని పరీక్షించి మందులు ఉచితంగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఆదర్శ నగర్ హెల్పింగ్ హాండ్స్ చైర్మన్ గంగా రాము మాట్లాడుతూ మేము చేస్తున్న అన్ని కార్యక్రమాలను ప్రజలందరూ మమ్మల్ని ఆదరిస్తూ మమ్మల్ని ముందుకు నడిపిస్తున్నారని. అలానే మేము చేస్తున్న ప్రతి కార్యక్రమంలో మాకు తోడుగా ఉంటున్న తోట ముకుంద గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శనగర్ హెల్పింగ్ హాండ్స్ వైస్ ప్రెసిడెంట్ రాగతి రామకృష్ణ డీజే రాము ముఖ్య అతిథులుగా శ్రీ భోగిల శ్రీనివాస్ పట్నాయక్ గారు శ్రీ తోట ముకుంద గారు , శ్రీమతి శ్రీ డాక్టర్ రేణుక రాయన పాల్గొన్నారు అలానే ఈ కార్యక్రమానికి మాకు సహాయం చేసిన తిరుమలలో విజయ హాస్పిటల్ బృందం వారికి చిన్న ఆప్టికల్స్ తిరుమల రాజశేఖర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకున్నారు.

కడుపులో మంట

విశాలాక్షినగర్, (విశాఖ సమాచారమ్): ఎక్కడైన మంట వుంటే అదుపులోకి నీటిని పోసి అంతే కానీ మంటమీద చమురు పోసి సమస్య పెద్దది చేయకూడదు.

కడుపులో మంటను,గుండెల దగ్గర మంటను కూడా మంచినీళ్ళు త్రాగి తగ్గించుకోవచ్చు. ఎంటాసిడ్ మాత్రలు చప్పరిస్తే జీర్ణప్రక్రియ మీద చెడు ప్రభావం, రానిటిడిన్ వలన వచ్చే దుష్ప్రభావాలు గురించి ఔషధ అధికారులు హెచ్చరిస్తూనే వున్నారు.

ఫోషటాన్సంపు ఇన్హిబిటార్ కోవకు చెందిన ఓమెపెరజాల్, పెంటాపెరజాల్,రాబెపెరజాల్ వంటివి వైద్యులు సూచించిన మేరకు కొన్నిరోజులు మాత్రమే వాడాలి. వైద్యుని సలహా లేకుండ సొంత నిర్ణయం తో మంట,గ్యాస్ అని వాడితే చాల ప్రమాదం.

పీటిపలన హ్యాయం సరిగ్గ పని చేయటానికి కావలసిన కాల్షియం వంటి విలువైన ఫోషకాలు నిర్వీర్యం అయి, గుండె సంబంధమైన జబ్బు తో ప్రాణాలు మీదకు రావచ్చు.

రోడ్డు ప్రక్కన బిచ్చం మెత్తుకునే బిచ్చవాళ్ళు నీళ్ళు తాగి తమ మంట తగ్గించు కుంటారు. పై మందులు వాడరు.

హెల్ప్ కాల్నెమ్బ: 9347052341

జనవరి నెలలో ఈ రైళ్లన్నీ రద్దు

తరుచుగా రైలు ప్రయాణం చేసేవారికి ముఖ్య గమనిక. జనవరి నెలలో కొన్ని రైళ్లు రద్దయ్యాయి. విశాఖపట్నం టు గుణపూర్ ప్యాసింజర్ ప్రత్యేక రైలు జనవరి 3, 7, 10, 14, 17, 22, 31 తేదీల్లో రద్దు చేసినట్లు అధికారులు ప్రకటించారు. గుణపూర్ టు విశాఖపట్నం ప్యాసింజర్ ప్రత్యేక రైలు 3, 7, 10, 14, 17, 22, 31 తారీఖుల్లో రద్దు చేసినట్లు వెల్లడించారు.

రూర్కెలా టు గుణపూర్ రాజ్యరాణి ఎక్స్ ప్రెస్.. రూర్కెలా నుంచి జనవరి లో 2, 6, 9, 13, 16, 20, 23, 27, 30 పలానలో షార్ట్ టర్మినేట్ అవుతుంది. ఈ తేదీల్లో పలాన నుంచి గుణపూర్ మధ్య సర్వీసు ఉండదు. నెం. 18118 గుణపూర్ టు రూర్కెలా గుణపూర్ రాజ్యరాణి ఎక్స్ ప్రెస్ 3, 7, 10, 14, 17, 21, 24, 28, 31 తేదీల్లో గుణపూర్‌కు బదులుగా పలాస నుంచి బయలుదేరుతుంది. ప్రయాణికుల రద్దీని పురస్కరించుకుని కొన్ని రైళ్లకు అదనపు కోచ్‌లను తాత్కాలికంగా పెంచనున్నారు. గుంటూరు టు రాయగడ ఎక్స్ ప్రెస్ కు రెండు స్లీపర్ క్లాస్ కోచ్‌లు, ఒక జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌లు పెంచారు. ఇది జనవరి 10వ తేదీ వరకు వర్తించనుంది.

ఒడిసా రాష్ట్రంలోని బాలసోర్ వద్ద కోరమాండల్ ఎక్స్ ప్రెస్ ప్రమాదానికి గురైన దుర్ఘటనలో దాదాపు 300కు పైగా ప్రయాణికులు దుర్మరణం పాలైన విషయం తెలిసిందే. దేశ వ్యాప్తంగా ఈ తరహా ప్రమాదం మరోసారి జరగకూడదనే ఉద్దేశంతో భారతీయ రైల్వే అన్ని జోన్లు, డివిజన్ల వారీగా సిగ్నలింగ్ వ్యవస్థను ఆధునికీకరిస్తోంది. అందులో భాగంగానే విశాఖ పట్టం డివిజన్ పరిధిలో కూడా పనులు జరుగుతున్నాయి.

విశాఖపట్నంలో ప్రత్యేక రైల్వే జోన్ గా ఏర్పాటు చేయాల్సి ఉండగా కేంద్ర ప్రభుత్వ అలసత్వంతో వాయిదాలు పడుతూ వస్తోంది. ఉమ్మడి రాష్ట్రం విడిపోయినప్పుడు ప్రత్యేకంగా ఈ జోన్ ఏర్పాటు చేస్తామని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందికానీ ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన నరేంద్రమోడీ ప్రభుత్వం మాత్రం జోన్ పై శీతకన్ను వేసింది.

మధురవాణి పుస్తకావిష్కరణ

విజయనగరం, (విశాఖ సమాచారమ్): సాహిత్యముతో చైతన్యం సాధ్యమౌతుందని వాజి చానల్ మేనేజింగ్ డైరక్టర్ గణపతినీడి శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ రోజు భగవాన్ నగర్‌లో ఆయన స్వగృహమునందు మంచి భాషా పరిరక్షణ సమితి అధ్యర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా వర్ధమాన రచయిత డోకే చంద్రశేఖర్ రాసిన మధురవాణి పుస్తకాన్ని ఆవిష్కరించారు. మంచి పుస్తకాలు నేస్తాలవంటివని, ఒక వ్యక్తి వ్యక్తిత్వాన్ని మెరుగుపరచేందుకు పుస్తకాలు దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుభాషా పరిరక్షణ సమితి అధ్యక్షులు సముద్రాల గురుప్రసాద్, రచయిత చంద్రశేఖర్ దంపతులు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్లమెంట్ కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): తెలుగుదేశం పార్టీ శ్రేణులు పట్టణంలోనూతన సంవత్సర వేడుకలు పార్టీ పార్లమెంట్ కార్యాలయంలో అత్యంత ఘనంగా నిర్వహించారు సోమవారం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావుకు పార్లమెంట్ నియోజకవర్గం నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో పార్టీ కార్యాలయానికి తరలివచ్చి నాగ జగదీశ్వరరావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పార్లమెంట్ కార్యాలయం పార్టీ కార్యకర్తలతో కిక్కిరిసిపోయింది పోయింది. ముందుగా నూతన సంవత్సర శుభాకాంక్షల పట్టణ శాఖ అధ్యక్షులు డాక్టర్ కే కే వి ఏ నారాయణరావు భారీ గజమాల వేసి అనంతరం కేక్ కటింగ్ చేయించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పార్టీ నాయకులు నాగ జగదీశ్వరరావును గజమాలలతో శాలువాలతో ముంచెత్తి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు. పార్టీ పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు . శుభాకాంక్షలు, పార్టీ మాడుగుల ఇంచార్జ్, ఏ వి జి కుమార్, తెలుగుదేశం పార్టీనా నేతలు పైల ప్రసాదరావు, బొలిశెట్టి శ్రీనివాసరావు మాదుశెట్టి నీలబాబు మల్ల గణేష్ , కుప్పిలి జగన్, కొట్ని రామకృష్ణ, బొడ్డేడ మురళి, దూలం ప్రసాద్, విల్లూరి రమణబాబు, పెనుమత్స సాయిరాజు, కాండ్రేగుల సత్యనారాయణ, కాయల ప్రసన్నలక్ష్మి, బీశెట్టి హేమ, కూరాకుల భారతి, వేదుల సూర్యప్రభ, కశింకోట మండల పార్టీ నాయకులు వేగి గోపి, పెంటకోట రాము, కూంద్రపు రామనాయుడు, గొంతినశ్రీనివాసరావు, ఉగ్గిన రమణ మూర్తి తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు..

ఈ నెల 2 నుండి 2వ విడత జగనన్న ఆరోగ్య సురక్ష

విజయనగరం: జిల్లా వ్యాప్తంగా జగనన్న ఆరోగ్య సురక్ష 2 వ విడత కార్యక్రమం ఈ నెల 2 నుండి 6 నెలల పాటు నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఒక ప్రకటన లో తెలిపారు. ప్రతి మండలం లో వారానికో క్యాంపు జరుగుతుందని, గ్రామీణ ప్రాంతాల్లో మంగళ, శుక్రవారాల్లోను, పట్టణ ప్రాంతాల్లో బుధ , గురువారాల్లో జరుగుతుందని తెలిపారు. ఈ క్యాంపు లలో 4 గురు వైద్యుల బృందం ఉంటుందని, అందులో ఇద్దరు స్పెషలిస్ట్ వైద్యులు కూడా ఉంటారని తెలిపారు. వెల్నెస్ కేంద్రాల్లో జరుగు ఈ క్యాంపు ల కోసం రిజిస్ట్రేషన్ కౌంటర్, హెల్పు డెస్క్ లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో 92 రకాల మందులను, పట్టణ ప్రాంతాల్లో 187 రకాల మందులను పంపిణీ చేయడం జరుగుతుందని, ఈ క్యాంపు లలో 14 రకాల పరీక్షలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆశ, ఎ.ఎన్.ఎం లు ఇంటింటికీ వెళ్లి అవగాహన కలిగించి ఎక్కువ మంది నమోదు అయ్యేలా చూడాలని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

నూతన సంవత్సరంలో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బి.వి.సత్యవతి కొత్త సంవత్సరంలో నియోజవర్గంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. సంక్రమ ప్రదేశగా పేరుగాంచిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వచ్చే ఎన్నికల్లో తిరిగి ముఖ్యమంత్రి పీఠం అధిరోహించాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా స్థానిక వివేకానంద నగర్‌లో ఉన్న వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ హాల్లో నియోజకవర్గం వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆమె అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఎంపీ సత్యవతికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేసి తినిపించారు. ఎంపీ సత్యవతి శుభాకాంక్షలు తెలిపిన వారిలో వైకాపా జిల్లా అధ్యక్షుడు బొడ్డేట ప్రసాద్, పట్టణ శాఖ అధ్యక్షుడు మందపాటి జానకిరామరాజు, యువజన విభాగం అధ్యక్షుడు జాజుల రమేష్, మహిళా కార్పొరేటర్లు మందపాటి సునీత, జాజుల ప్రసన్న లక్ష్మి, అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయ చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, ఆర్ ఏ ఆర్ఎస్ అసోసియేట్ డైరెక్టర్ బి. జగన్నాథరావు, పలువురు శాస్త్రవేత్తలు, బెల్లం మార్కెట్ వర్తకులు, కార్మికులు వివిధ సంఘాల నాయకులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

యూనివర్సిటీని అన్ని రంగాల్లో అధ్యాపకులు అభివృద్ధి చేయాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్ర విశ్వ కళా పరిషత్ అన్ని రంగాల్లోనూ అభివృద్ధి దిశగా ఉండేందుకు అధ్యాపకులు అన్ని రంగాల్లో కృషి చేయాలని ఆంధ్ర యూనివర్సిటీలో పనిచేస్తున్నటువంటి అధ్యాపకులను ఉద్దేశించి విసి ప్రొఫెసర్ సమత అన్నారు. అధ్యాపకుల క్యాలెండర్ 2024 విడుదల సందర్భంగా రిజిస్ట్రార్ ఆఫీస్ వద్ద విసి ప్రొఫెసర్ సమత, ప్రొఫెసర్ ఎ.జె. సాల్మన్ రాజ్, ప్రొఫెసర్ విజయ్ మోహన్, డా॥ అర్జునుడు క్యాలెండర్‌ను ఓపెన్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గెస్ట్ ఫ్యాకల్టీ యొక్క సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అంతర్జాతీయ ప్రమాణాలలో కూడినటు వంటి పరిశోధన పత్రాలను ప్రచురించాలని ఈ సందర్భంగా గెస్ట్ ఫ్యాకల్టీ అధ్యక్షుడు డా॥ సురేష్ మీనన్ సభ్యులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ఎస్ఎస్‌టి ప్రొఫెసర్, కాంట్రాక్ట్ ఫ్యాకల్టీ అధ్యక్షుడు డాక్టర్ అర్జున్, హరి, ఆలీ, రాము తదితరులు పాల్గొన్నారు గెస్ట్ఫ్యాకల్టీ సభ్యులు డా॥ప్రసాద్, ప్రతాప్, దేవదానం, దిలీప్, పాల్, రమణ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

నేక్ ద్వారా ఎలక్ట్రీషియన్, సర్వేయర్, ప్లంబర్ ఉచిత శిక్షణ

నేక్ ఏ.డి. ఎస్.వి.ఎస్.ఎన్. రవికుమార్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అకాడమి ఆఫ్ కన్వుకేషన్ (నేక్) ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ నిరుద్యోగ యువతకు ఉపాధి కొరకు ఎలక్ట్రిషియన్, ప్లంబర్, సర్వేయర్ కోర్సులలో 'ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన 4.0' పథకం కింద ఉచిత శిక్షణ, ఉపాధి నిమిత్తము నేరుగా దరఖాస్తులు కోరుతున్నట్లు నేక్ సహాయ సంచాలకులు రవికుమార్ తెలిపారు. అభ్యర్థులు 10వ తరగతి పాసై 15 సం.ల నుండి 45 సం.ల వయసు కలవారై ఉండాలన్నారు. సుమారు 2 నెలలు శిక్షణా కాలం ఉంటుందని తెలిపారు. మాకవరపాలెం "నేక్" శిక్షణా కేంద్రంలో శిక్షణ, స్టైపెండ్ ఉచితముగా అందజేయబడుతుందన్నారు. శిక్షణ నాన్ రెసిడెన్షియల్ పద్ధతిలో ఉంటుందని శిక్షణ పూర్తయిన తర్వాత సంబంధిత రంగంలో (ప్రైవేట సెక్టారులలో) ఉపాధి కల్పించబడుతనని ఎటువంటి రుసుము చెల్లించనవసరం లేదని వివరించారు. ఫోన్ సం.7780275922లో సంప్రదించాలన్నారు.

దాడి ఆధ్వర్యంలో ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు

దాడి కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపిన అభిమానులు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక గవరపాలెం శ్రీ పెదరామ కళ్యాణ మండపంలో వైసీపీ పార్లమెంట్ పరిశీలకులు, డ్కెట్ కళాశాల చ్కెర్మన్ దాడి రత్నాకర్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు దాడి అభిమానులు, కార్యకర్తలు, నాయకులు సమక్షంలో మాజీ మంత్రి, వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, దాడి వీరభద్రరావు, వైసీపీ పార్లమెంట్ పరిశీలకులు దాడి రత్నాకర్ కేక్ కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు. ఈ మేరకు జిల్లా నలుమూలల నుంచి దాడి అభిమానులు, నాయకులు, కార్యకర్తలు, నేతలు, వివిధ శాఖల అధికారులు, ప్రజా సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో ఇక్కడికి తరలివచ్చి దాడి వీరభద్రరావు, దాడి ప్రభాకర్, దాడి జయవీర్, దాడి రత్నాకర్ లకు పుష్పగుచ్చాలు, మెమొంటోలు అందజేసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గజమాలలు, పుష్పగుచ్చాలతో శు భాకాంక్షలు తెలిపారు. దాడి అభిమానులు దాడి వీరభద్రరావు, దాడి రత్నాకర్ లను గజమాలలతో సత్కరించారు. ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానం చ్కెర్మన్ కొణతాల మురళీకృష్ణ, ఈవో బందారు ప్రసాద్, ఆలయ అర్చకులు విచ్చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వేదపండితులు ఆశీర్వచనాలు అందించి అమ్మవారి ప్రసాదం, చిత్రపటం అందజేశారు. అలాగే జీవీఎంసీ కార్పొరేటర్లు కొణతాల నీలిమభాస్కర్, పీలా లక్ష్మీపొజన్య రాంబాబు, ఆర్ఏఆర్ఎస్ ఏడీఈ జగన్నాధరావు, ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ సంఘ నాయకులు, ప్రతినిధులు, నియోజకవర్గంలోగల వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, రెవెన్యూ, జివిఎంసి, విద్యుత్, విద్య, వ్యవసాయం తదితర ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే వేల్పులపేధి, కుంచావారి శ్రీ గౌరీపరమేశ్వరుల ఉత్సవ కమిటీ ప్రతినిధులు, ఎన్టీఆర్ బెల్లం మార్కెట్ యార్డు కళాసీలు, గుమస్తాలు, కొలగార్లు, రేషన్ డీలర్ల సంఘ ప్రతినిధులు, ఎన్టీఆర్ మార్కెట్ యార్డు వర్తకులు దాడి కుటుంబానికి శు భాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

వాలంటీర్లకు దుస్తులు పంపిణీ చేసిన కౌన్సిలర్ పేడాల కావ్య

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం నాడు యలమంచిలి మున్సిపాలిటీకి చెందిన రాంనగర్ (17వవార్డు) కౌన్సిలర్ పడాల కావ్య శ్రీనివాసరావులు ఆ వార్డులో ఉన్న వాలంటీర్లకు అంగ్ల నూతన సంవత్సరం వేడుకలలో భాగంగా నూతన వస్త్రాలు,స్వీట్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డులో వున్న వాలంటీర్లు అందరూ నిజాయితీగా,అవినీతికి తావు లేకుండా కష్టపడి పనిచేస్తున్నారు.అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వం నుంచి వస్తున్న సంక్షేమ పథకాలను అందజేస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువస్తున్నారన్నారు. తదుపరి నూతన సంవత్సర అభినంద సభలో పాల్గొన్న వాలంటీర్లు కౌన్సిలర్ పడాల కావ్య,వైసీపీ నాయకులు శ్రీనివాసరావులకు శాలువా కప్పి సన్మానించారు.అనంతరం వారి సమక్షంలో కేక్ కట్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బందితో పాటుగా వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లి ఏరియా ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): మండలంలోని కొత్తూరు లో ఉన్న శ్రీ సత్యనారాయణ స్వామి కొండ వద్ద అనకాపల్లి ఏరియా ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ సంక్షేమ సంఘం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం (వనభోజన) కార్యక్రమం ఘనంగా నిర్వహించారు . ఎలక్ట్రికల్ కార్మికులు అందరూ ఒకే చోటకి చేరి సంతోషంగా గడపడం అలాగే ప్రతి సంవత్సరం ఇలా జరుపుకోవడం ఎంతో ఆనందదాయకమని సంఘ అధ్యక్షు లు కనికెళ్ళ కోటేశ్వరరావు తెలిపారు.

ప్రతి సభ్యుడు సంఘానికి చందా కట్టి సంఘ అభివృద్ధికి తోడ్పడాలని సంఘ ప్రధాన కార్యదర్శి యా%శ%ద్రా జనార్దన్ తెలిపారు. అనంతరం అందరి సమక్షంలో నూతన కార్యవర్గ ఎన్నిక గౌరవ అధ్యక్షులు నిర్వహించారు .అధ్యక్షులుగా సూరంపూడి రఘురామయ్య, ప్రధాన కార్యదర్శి చింతల అప్పలరాజు ,కోశాధికారి కుక్కర వెంకటరమణ మూర్తి వైస్ ప్రెసిడెంట్ ఎస్.కె. శ్రీనివాసరావు ,జాయింట్ సెక్రటరీ అకుల రాజు, జాయింట్ కోశాధికారి సత్యనారాయణ ,అలాగే కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు .ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులతో పాటు సంఘ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కార్పొరేటర్లకు శుభాకాంక్షలు

తెలిపిన వారాంతపు సంత సభ్యులు - యూనియన్ అధ్యక్షులు ఆకుల బాబురావు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నూతన సంవత్సరం సందర్భంగా వారాంతపు సంత అధ్యక్షులు ఆకుల బాబురావు ఆధ్వర్యంలో యూనియన్ సభ్యులతో కలిసి 8వ వార్డు నోడగల అప్పారావు , 9వ వార్డు కొరుకొండ వెంకటరత్న స్వాతి దాస్, వార్డులో స్థానిక పెద్దలను మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు బాబురావు మాట్లాడుతూ మాయూనియన్ సహకరిస్తూ ఎటువంటి సమస్య వచ్చినా మాకు తోడుగా ఉంటున్న నాయకులను కలవడం ఎంతో సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు తులసి శ్రీనివాస్ నాయుడు, ఎర్రయ్య, సిహెచ్. శ్రీనివాస్ మరి కొంతమంది సభ్యులు పాల్గొన్నారు.9

యూత్ ఫర్ ట్రూత్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): యలమంచిలి పట్టణం, మండల వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా ఆదివారం సాయంత్రం నుంచి మున్సిపాలిటీ కాకివాని వీధిలో గల యేసుక్రీస్తు ప్రార్థన సహవాసం (జె సి పి ఎఫ)వ్యవస్థాపకులు రెవ. డా.కె.వి.కె. పీటర్,యూత్ ఫర్ ట్రూత్ మినిస్ట్రీస్ పాస్టర్ రెవ. డా. కె.జగదీష్ పాల్ ల ఆధ్వర్యంలో జరిగిన వేడుకలలో భాగంగా క్రైస్తవులు భక్తి శ్రద్ధలతో ఏసు ప్రభువుకు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా జగదీష్ పాల్ మాట్లాడుతూ స్వయంగా ప్రజల కోసం తాను కష్టాలు పడి దేవుని మహిమను ప్రపంచమంతా తెలిసేలా చేశాడన్నారు.ఈ లోకంలో ఉన్న పాపాత్ములు చేసిన పాపాలన్నిటిని తన పరిశుద్ధమైన రక్తంతో కడిగి పాపవిముక్తులను చేశాడని, అంతటి నిజమైన దేవుడుని తన భక్తులు అన్ని విధాలుగా ఆరాధించి సంతోష పెడుతారన్నారు. చర్చి విద్యుత్ దీపాల అలంకరణతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ వేడుకలననంతరం భక్తులకు క్యాలెండర్లు,కేక్ పంపిణీ చేశారు.

అనకాపల్లి పట్టణ టీడీపీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): నూతన సంవత్సరం సందర్భంగా అనకాపల్లి పట్టణం, గవరపాలెంలోని టీడీపీ కార్యాలయం వద్ద వేడుకలు ఘనంగా జరిగాయి. టీడీపీ-జనసేన పార్టీల శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు .అంతకుందు సుంకరమెట్ట శ్రీ సూర్యనారాయణ స్వామి వారిని, ఉత్తరాంధ్రా ఇలవేల్పు శ్రీ నూకాంబికా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అనకాపల్లి నియోజకవర్గ ప్రజలకు టీడీపీ జనసేన శ్రేణులకు, మహిళలకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మాడుగుల టీడీపీ ఇంఛార్జి ఏవిజే కుమార్,మళ్ళ సురేంద్ర, కాయల మురళి, గొంతిన శ్రీనివాసరావు బొడ్డేడ జోగి నాయుడి , బొడ్డపు ప్రసాద్, కుంద్రపు రాము నాయుడు, పోలారపు త్రినాథ్, కర్రి బాబీ, పచ్చికూర రాము, సబ్బవరపు గణేష్, వేగి గోపీకృష్ణ, సిద్ధి రెడ్డి శ్రీనివాసరావు, పెంటకోట రాము,సీనాపతి స్వరూప్, తలారి కాశీ నాయుడు, శెట్టి వెంకట రమణ, ఎంపీటీసీలు,తదితరులు పాల్గొన్నారు.

టీడిపి అధినేత చంద్రబాబుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కిషోర్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): కొత్త సంవత్సరం లో ఆంధ్ర ప్రదేశ్ ప్రజలకు రాక్షస పాలన నుంచి విముక్తి కలుగుతుందని ఆదారి కిషోర్ కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు. సోమవారం తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ను కలిసి కిషోర్ కుమార్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ చేశారు.ఈ సందర్భంగా చంద్ర బాబు మాట్లాడుతూ గతం లో చేసిన పరిపాలన కు మించి ఉజ్వల భవిష్యత్తు రాష్ట్ర ప్రజలకు అందించడమే తమ ముందున్న లక్ష్యం అన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమాన, రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల నాయకులు, క్యాడర్ కు చంద్రబాబు నాయుడు, ఆదారి కిషోర్ కుమార్ లు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియ చేశారు.

మంత్రి బాత్స ను కలిసిన కలసీన రాజీవ్ గాంధీ యూనివర్సిటీ డైరెక్టర్

శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్): నూతన సంవత్సరం సందర్భంగా విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణను ఆయన నివాసంలో డైరెక్టర్ ప్రొఫెసర్ బాలాజీ ఇతర ఐఐటి ఉన్నతాధికారులు శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఏడాది అందరికీ శుభాలు కలగాలని మంత్రి బొత్స ఆకాంక్షించారు. సర్వతోముఖాభివృద్ధికి నిరంతరం శక్తి వంచన లేకుండా పనిచేస్తున్న జిల్లా యంత్రాంగానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డి సుధాకర్ బాబు,పరిపాలన అధికారి ముని రామ కృష్ణ, డీన్ మోహన్ కృష్ణ చౌదరి,ఫైనాన్స్ ఆఫీసర్ ఆసిరి నాయుడు,డీన్ వెల్ఫేర్ రవి, ఏఆర్ఓ మామిడి పమ్ముఖ ఉన్నారు.

ఎస్.టి.కమిషన్ ఛైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపిన అధికారులు

విజయనగరం: రాష్ట్ర ఎస్.టి.కమిషన్ ఛైర్మన్ డా.దివిజ శంకరరావును పలువురు జిల్లా అధికారులు, పలు గిరిజన సంఘాలకు చెందిన ప్రతినిధులు సోమవారం ఆయన క్యాంపు కార్యాలయంలో కలసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.డి.అనిత, గిరిజన సంక్షేమ అధికారి చంద్రశేఖర్, ఎస్.టి.కమిషన్ సభ్యులు కమిషన్ ఛైర్మన్‌కు కలసి శుభాకాంక్షలు తెలిపారు. గిరిజన సంక్షేమ వార్డెన్ల సంఘం, పలు ప్రజాసంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు ఛైర్మన్‌ను స్థానిక క్యాంపు కార్యాలయంలో కలిశారు.

బాణాల వారి నూతన సంవత్సర పంచాంగం

పంచాంగ కర్త: బ్రహ్మశ్రీ బాణాల దుర్గాప్రసాదాచార్యులు సిద్ధాంతి మురమళ్ళ సెల్: 9908781266

మేషరాశి:-ఆదాయం:-8,వ్యయం:-14
రాజపూజ్యం:-4అవమానం:-3
(Aries) అశ్విని, భరణి, కృత్తిక 1 ప పాదం వారికి :-

2023 సం. రంలో శని జనవరి 17న కుంభరాశిలోకి ప్రవేశిస్తాడు. బృహస్పతి ఏప్రిల్ 22 న మీ రాశిలోకి ప్రవేశం చేసి రాహువుతో కలిసి ఉంటాడు, దీని వలన గురు చండాల యోగం కలుగుతుంది. రాహువు అక్టోబర్ 30న మేషరాశి నుండి మీనరాశిలో సంచరిస్తాడు. జీవితంలోని వివిధ కోణాల్లో విజయం సాధించగలరు, ఈ సంవత్సర చాలా ముఖ్యమైనది. కొన్ని ప్రత్యేక రంగాలతో పాటు మీరు జీవితంలోని దాదాపు అన్ని రంగాలలో మంచి ఫలితాలను పొందుతారు. ఇది మిమల్ని విజయవంతమైన ఉన్నత శిఖరాలకు తీసుకువెళ్తుంది. కొన్నింటిలో లోతైన ఆలోచనలో ఉంటారు మరియు కొన్ని ముఖ్యమైన నిర్ణయాలు తీసుకోవడం కాస్త కష్టమవుతుంది. మీ రాశిలో రాహువు ఉండటం వల్ల మిమల్ని కొద్దిగా నిరంకుశంగా మారుస్తుంది. మీ చుట్టూ జరుగుతున్న ప్రతిదాన్ని విస్మరించడంలో మీరు విఫలమవుతారు, దీని కారణంగా మీరు మీ చుట్టూ ఉన్న వ్యక్తులతో మీ సంబంధాలను పాడుచేసే అధిక ప్రతిచర్యలను ఇస్తారు. 2023 చివరి సగం మీకు చాలా ముఖ్యమైనది. ఈ సమయంలో మీరు మీ కెరీర్ లో విజయం సాధిస్తారు, అది ఉద్యోగం లేదా వ్యాపారం కావొచ్చు. ఈ కాలంలో మీరు మీ అన్ని పనులను నిర్ణీత సమయానికి ముందే పూర్తి చేస్తారు. ఇది కార్యాలయంలో మీ కీర్తిని మెరుగుపరుస్తుంది. మీరు ఈ సమయంలో ఏ పనిని పూర్తి చేయడానికైన తొందరపడకూడదు. అన్ని పనులను ఒక పద్ధతి ప్రణాళికతో ఖచ్చితంగా చేయడానికి మీ సమయాన్ని వెచ్చించండి. అనుకూలమైన శుభ ఫలితాల కొరకు గోమాత సమేత ఐశ్వర్య కాళీ అమ్మవారి పటానికి ఎర్రని పూలతో పూజించండి, పశు, పక్ష్యాదులకు త్రాగడానికి నీళ్ళను ఏర్పాటు చేయండి శుభం కలుగుతుంది.

వృషభరాశి :-ఆదాయం:-2,వ్యయం:-8,
రాజపూజ్యం:-7,అవమానం:-3
(Taurus) కృత్తిక 2, 3, 4 పాదాలు,
రోహిణి , మృగశిర 1, 2 పాదాల వారికి :-

2023 సం. రంలో మీరు సగటు విజయాన్ని సాధిస్తారు. ఈ సంవత్సరం మీ కెరీర్ పరంగా చాలా అనుకూలంగా ఉంటుంది. ఇది నవాళ్లతో నిండిన సంవత్సరమని చెప్పుకోవచ్చును కానీ మీ అకుంటిత ప్రయత్నాలకు గొప్ప విజయాలు లభిస్తాయి. ఏప్రిల్ 22 వరకు బృహస్పతి పదకొండవ ఇంట్లో ఉండటం వల్ల మీకు చెప్పుకోదగిన ఆర్థిక ఇబ్బందులు ఉండవు కానీ పన్నెండవ ఇంట్లో రాహువు ఉండడం వలన కొన్ని ఖర్చులు కనబడుతున్నాయి. ఈ సంవత్సరం మధ్యలో మీరు విదేశాలకు వెళ్లే అవకాశం గోచరిస్తూ ఉన్నది. ఎక్కువ కాలం వ్యాపార నిమిత్తమైన పర్యటనలు చేయవలసి ఉంటుంది. ఏదేమైనా ఈ సంవత్సరం మే మరియు ఆగస్టు నెలల మధ్య మీ విదేశాలకు వెళ్లే అవకాశాలు గోచరిస్తున్నాయి. ఈ సమయంలో పెరిగిన ఖర్చుల కారణంగా మీ ఆర్థిక పరిస్థితి కొంత క్షీణించవచ్చు మీరు కొంత ఆర్థిక సంక్లిష్టానికి గురవుతారు. ఏప్రిల్ 22 నుండి బృహస్పతి మీ పన్నెండవ ఇంట్లో రాహువు మరియు సూర్యుని కలయికలో ఉండటం వలన మీరు జాగ్రత్త వహించాలి ఇది మీకు వైద్య సహాయం అవసరమయ్యే విధంగా కనబడుతున్నది, ఆరోగ్యపరమైన జాగ్రత్తలతో ఉండడటం మంచిది. సంవత్సరం చివర రెండు నెలలు నవంబర్ మరియు డిసెంబరు మీకు చాలా మంచి కాలంగా కబడుతుంది. మీ ప్రతిభను అభివృద్ధి చేయడానికి అనువైన సమయం. మీకు మతపరమైన పనులు చేసే అవకాశం కూడా ఉంటుంది. కాబట్టి పని చేసేటప్పుడు జాగ్రత్త వహించండి ఎందుకంటే మీరు ప్రభుత్వ పరిపాలన నుండి కూడా పరిహారం పొందవచ్చు. అనుకూలమైన శుభ ఫలితాల కొరకు కొరకు విష్ణు సహస్ర నామాలను చదువుకోవాలి. పశు, పక్ష్యాదులకు త్రాగడానికి నీళ్ళను ఏర్పాటు చేయండి శుభం కలుగుతుంది.

మిథునరాశి :-ఆదాయం:-5,వ్యయం:-5,
రాజపూజ్యం:-3, అవమానం:-6
(Gemini)మృగశిర 3, 4 పాదాలు, ఆరుద్ర,
పునర్వసు 1, 2, 3, పాదాల వారికి :-

2023 సం. ర ప్రారంభంలో శని ఎనిమిదవ ఇంట్లో శుక్రుడు కలిసి ఉంటం వలన మీకు శారీరకంగా మరియు ఆర్థికంగా కాస్త ఒడిదుడుకులు కనబడుతావి. కుజుడు మీ పన్నెండవ ఇంట్లో తిరోగమనంలో ఉంటాడు అయితే ఇది మీ కష్టాలు పరిష్కరించబడే సంవత్సరం. శని ఎనిమిదవ ఇంటిని వదిలి జనవరి 17 న మీ తొమ్మిదవ ఇంట్లోకి ప్రవేశం చేస్తాడు కాబట్టి అప్పటి నుండి మీ అదృష్టానికి రెడ్ కార్పెట్ పరుస్తుంది. మీరు ఇన్నాళ్లుగా పడిన కష్టాలకు ఒక ముగింపును తెస్తుంది. మీ ఉజ్వలమైన భవిష్యత్తుగా అడ్డంకులు తొలగిపోతాయి. ఈ సంవత్సరం ఆనారోగ్య సమస్యలు నుండి బయట పడుతారు. ఆర్థిక పరమైన విషయాలలో చాలా అనుకూలంగా ఉంటుంది. ఏప్రిల్ మధ్యకాలం తర్వాత బృహస్పతి పదకొండవ ఇంట్లోకి ప్రవేశించినప్పుడు ప్రత్యేకంగా ఏప్రిల్ నుండి ఆర్థిక శ్రేయస్సును కలిగిస్తుంది. బృహస్పతి మరియు రాహువు కలయిక ఈ సమయంలో కాస్త తొందరపాటు తనం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఆర్థిక పరంగా ఏ లోటు ఉండదు. తొందరపాటు నిర్ణయాలు తీసుకోవడం మానుకొండి లేదా తర్వాత కాలంలో పశ్చాత్తాపడే అవకాశం ఉంటుంది. అక్టోబరు 30 న బృహస్పతి రాహువు మారడం వలన ఆర్థిక పరిస్థితి బలంగా ఉంటుంది. జూన్ 4 నుండి బుధుడికి వలన కొన్ని ప్రత్యేక అనుకూల ఫలితాలను అనుభవిస్తారు. రాహువు పదవ ఇంటి ద్వారా కూడా సంచరిస్తాడు, ఇది కొన్ని మార్పులకు దారితీయవచ్చును. గోచార రీత్య అష్టమ శని ప్రభావం జనవరి నుండి తొలగిపోతున్నది కావున అన్ని అనుకున్నవనులను విజయవంతంగా పూర్తి చేసుకోగలుగుతారు. కాకులకు బెల్లంతో చేసిన గోధుమ రొట్టెలను వేయండి, పిల్లలకు పశు, పక్ష్యాదులకు దాన మరియు త్రాగడానికి నీళ్ళను ఏర్పాటు చేయండి శుభం కలుగుతుంది

కర్కాటకరాశి:-ఆదాయం:-14,వ్యయం:-2,
రాజపూజ్యం:-6,అవమానం:-6,
(Cancer) పునర్వసు 4 వ పాదం, పుష్యమి, ఆశ్లేష వారికి :-

ఈ 2023 స. ర ప్రారంభంలో మీకు ఉత్తమమైన ఆర్థిక స్థితిని ఇస్తుంది. మీరు అధికంగా డబ్బును ఎలా సంపాదించాలనే దిశలో కొనసాగుతారు. మీరు కార్య విజయం సాధిస్తారు. కుటుంబ / దాంపత్య సంబంధాలలో కొంత ఒత్తిడిని ఎదుర్కొనే అవకాశం ఉన్నప్పటికీ మీరు ఈ ప్రయత్నంలో సహనంతో విజయవంతం కావాలి. రియల్ ఎస్టేట్ కొనుగోలు మరియు అమ్మకం మీకు మంచి ఆర్థిక పరంగా అభివృద్ధిని ఇస్తుంది. మీకు ప్రియమైన వారిని మీద్దైన శైలిలో ఒక ప్రత్యేక పద్ధతిలో ప్రేమించడం ద్వారా వారి హృదయాన్ని గెలుచుకుంటారు. జనవరి 17 నుండి శని ఎనిమిదవ ఇంట్లోకి ప్రవేశించిన నుండి కుటుంబ లేక వ్యవహార / ఆరోగ్యపరమైన కొంత మానసిక ఒత్తిడిలో స్వల్పంగా పెరుగుదల కనబడుతుంది. ఏప్రిల్‌లో ముఖ్యమైన గ్రహం బృహస్పతి తొమ్మిదవ ఇంట నుండి పదవ ఇంట్లోకి ప్రవేశం జరుగనున్నది. నవమంలో రాహువు మరియు సూర్యుడు ఇప్పటికే ఆ స్థానాల్లో ఉన్నారు. ఈ సమయంలో మీరు పనిలో గణనీయమైన మార్పును అనుభవించవచ్చు అది మీ భవిష్యత్తును మారుస్తుంది. ఆలోచనలను ప్రకాశవంతంగా చేస్తుంది. భవిష్యత్తులో రాహువు మీ పదవ ఇంటి నుండి తొమ్మిదవ ఇంట్లోకి అక్టోబర్ 30 న ప్రవేశించి బృహస్పతి మాత్రమే పదవ స్థానంలో ఉంటాడు. కెరీర్‌లో ఉన్నత స్థాయికి ఎదగాలని మరియు ఆర్థిక శ్రేయస్సును ఆస్వాదించాలని ఆ సమయంలో ఆశించవచ్చును. మీరు గత సంవత్సరం ఏదైనా కోల్పోయినట్లయితే ఈ సంవత్సరం మళ్లీ ప్రారంభించవచ్చును. విద్యార్థులకు అత్యుత్తమ స్థాయిని చేరుకునే అవకాశం ఉంది. గోచారరీత్య అష్టమ శని ప్రారంభం కాబోతున్నది. అనుకూలమైన శుభ ఫలితాల కొరకు గోమాత సమేత ఐశ్వర్య కాళీ అమ్మవారి పటానికి ఎర్రని పూలతో పూజించండి, పశు, పక్ష్యాదులకు త్రాగడానికి నీళ్ళను ఏర్పాటు చేయండి శుభం కలుగుతుంది.

సింహరాశి:-ఆదాయం:-2,వ్యయం:-14,
రాజపూజ్యం:-2,అవమానం:-2,
(Leo) మఘ, పుబ్బ, ఉత్తర 1 వ పాదం వారికి :-

2023 సం. రంలో మిశ్రమ ఫలితాలు ఉంటాయి. సంవత్సరం ప్రారంభంలో ఆరవ ఇంట్లో ఉన్న శని శత్రువులను బలహీనపరుస్తాడు. ప్రత్యర్థులను మీరు వారిని దేహింపులకు గురిచేస్తారు మరియు వారిని నిరోధించగలరు. బృహస్పతి ఎనిమిదవ ఇంట్లో ఉండటం వలన ఆర్థిక సమస్యలను కలిగిస్తూ మతపరంగా మిమ్మల్ని బలపరుస్తాడు. సంవత్సరం ప్రారంభంలో ఐదవ ఇంట్లో ఉన్న సూర్యుడు మీకు అద్భుతమైన ఆర్థిక స్థితిని కలిగిస్తాడు మరియు మీరు గణనీయమైన విద్యాపరమైన పురోగతిని సాధిస్తారు. సూర్యుడు మరియు బుధుల కలయికతో ఏర్పడిన బుధాదిత్య యోగం మీకు జ్ఞానాన్ని మరియు మార్గదర్శకత్వాన్ని అందిస్తుంది. మీరు మంచి విద్యార్థిగా పరిగణించబడతారు. ఏప్రిల్ 22న ఐదవ ఇంటికి అధిపతి బృహస్పతి తొమ్మిదవ ఇంట్లోకి ప్రవేశిస్తాడు కాబట్టి సింహరాశికి ఏప్రిల్ నెల కీలకం కానుండని ఇది మీకు సంపద మరియు పూర్వీకుల ఆస్తిని అందించగల సామర్థ్యాన్ని తెస్తుంది. రాహు బృహస్పతి చండాల యోగం కారణంగా ఏదైనా ముఖ్యమైన నిర్ణయాలు తీసుకోవడాన్ని కొంతకాలం వాయిదా వేయాలి. మే మరియు ఆగస్టు నెలల మధ్య ఏదైనా పెద్ద ఉద్యోగం చేయడం మానుకొండి లేకపోతే ఏదో తప్పు జరగవచ్చును. ఆగస్టు నుండి మీ గ్రహ సంచారము క్రమంగా అనుకూలత వైపు కదులుతుంది మరియు మీకు విజయాన్ని తెస్తుంది. మీరు సమర్థవంతమైన సన్నాహాలను స్పష్టంచగలుగుతారు. అక్టోబర్ 30 న రాహువు ఎనిమిదవ ఇంట్లోకి ప్రవేశించినప్పుడు మరియు తొమ్మిదవ ఇంట్ బృహస్పతి అయినప్పుడు మతపరమైన ప్రయాణాలు చేయడానికి మీకు అవకాశం ఉంటుంది. తొమ్మిదవ ఇంట్లో రాహువు ఊహించని ఆర్థిక నష్టం, మానసిక క్షోభ లేదా శారీరక హాని కలిగించే అవకాశం ఉంది, కాబట్టి జాగ్రత్తగా ఉండండి. అనుకూలమైన శుభ ఫలితాల కొరకు గోమాత సమేత ఐశ్వర్య కాళీ అమ్మవారి పటానికి ఎర్రని పూలతో పూజించండి, పశు, పక్ష్యాదులకు త్రాగడానికి నీళ్ళను ఏర్పాటు చేయండి శుభం కలుగుతుంది.

కన్యరాశి :-ఆదాయం:-5వ్యయం:-5,,
రాజపూజ్యం:-5,అవమానం:-2,
(Virgo) ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త,
చిత్త 1, 2 పాదాల వారికి :-

2023 సం. రంలో తొమ్మిదవ ఇంట్లో కుజుడి సంచారం, ఫలితంగా మీరు కొన్ని ఊహించని సానుకూల ఫలితాలను అనుభవించవచ్చు. మీరు ఆశించిన విషయాలపై మీకు పట్టుదల, ఆత్మవిశ్వాసం ఉంటే మంచి జరుగుతుంది. శని సంవత్సరం ప్రారంభంలో శుక్రుడి ఇంట్లో ఉండి జనవరి 17న ఆరవ ఇంటికి వెళ్లడం ద్వారా వివాహాలకు అనుకూలంగా మారుస్తాడు, శృంగార సంబంధాలను తీవ్రతరం చేస్తాడు. ఇది మిమ్మల్ని సంతోషకరమైనంత వరకు ఉత్తమమైన పరిస్థితిలో ఉంచుతుంది. మీకు అనుకూలమైన పరిస్థితులను అనుభవిస్తారు. గతంలోని సంఘర్షణలు మరియు సమస్యల చక్రం ముగుస్తుంది. మీరు మీ ప్రత్యర్థులను ఓడిస్తారు కాబట్టి వారు మిమ్మల్ని బాధించలేరు మరియు మీరు మీ కెరీర్‌లో విజయం సాధిస్తారు. మీ ఏడవ ఇంటిలో బృహస్పతి యొక్క స్థాన ఫలితంగా మీ సంబంధం మరింత బలపడుతుంది, ఇది వైవాహిక ఉద్రిక్తతను కూడా తగ్గిస్తుంది. తరువాత ఏప్రిల్‌లో మీ ఎనిమిదవ ఇంటికి బృహస్పతి సందర్శన ఫలితంగా మీరు బలమైన విశ్వాస వ్యవస్థను అభివృద్ధి చేస్తారు. మీ కుటుంబ సభ్యులతో మీరు వారితో సత్సంబంధాలను కొనసాగించడంలో విజయం సాధిస్తారు. వివాహ వేడుకకు హాజరయ్యే అవకాశం ఉంటుంది. మీరు విద్యార్థిగా కూడా విజయం సాధిస్తారు, కానీ మీరు చాలా కృషి చేయవలసి ఉంటుంది. శని పనిలో అంతర్జాతీయ ప్రయాణ యోగాన్ని కూడా సృష్టిస్తాడు. అక్టోబరు 30న ఏడవ ఇంట్లోకి ప్రవేశించిన రాహువు ఎనిమిదవ ఇంట్లోకి ప్రవేశం వలన భాగస్వామికి కొంత మానసిక స్థితి ఏర్పడుతుంది, కొన్ని ఆరోగ్య సమస్యలు కూడా ఏర్పడవచ్చును, కాబట్టి మీరు ఈ విషయాలపై అప్రమత్తంగా ఉండాలి. అనుకూలమైన శుభ ఫలితాల కొరకు గరికతో గణపతికి పూజ చేయండి, పశు, పక్ష్యాదులకు త్రాగడానికి నీళ్ళను ఏర్పాటు చేయండి శుభం కలుగుతుంది.

తులరాశి :-ఆదాయం:-2,వ్యయం:-8,,
రాజపూజ్యం:-1,అవమానం:-5,
(Libra) చిత్త 3, 4 పాదాలు, స్వాతి,
విశాఖ 1, 2, 3, పాదాల వారికి :-

2023 సం. ర ప్రారంభంలో ఇల్లు లేదా కారును కొనుగోలు చేసే అవకాశం ఉంటుంది. మీ సంపద కూడా పెరుగుతుంది. మీరు పనిలో చాలా కృషి చేస్తారు. జనవరి 17 న మీ యోగకారక గ్రహం శని నాల్గవ ఇంటిని విడిచిపెట్టి ఐదవలోకి వెళ్లడం జరుగుతుంది, ఈ సమయంలో ప్రేమ సంబంధాలు పరీక్షించబడతాయి, మీరు మీ భాగస్వామికి నమ్మకంగా ఉంటే మీ బంధం బలపడుతుంది లేకుంటే విడిపోయే ప్రమాదం ఉంది. ఈ సంవత్సరం తులరాశి విద్యార్థులకు శ్రమతో కూడుకున్నది. నిరంతర కృషికి గ్రహబలం మీకు సహాయం చేస్తుంది. జీవిత పరీక్షలలో మీకు విజయాన్ని ఇస్తుంది. ఆ తర్వాత ఏడవ ఇంటికి వెళ్లినప్పుడు వైవాహిక జీవితంలో సమస్యలు తొలగిపోయి మీ జీవిత భాగస్వామికి మధ్య సాన్నిహిత్యం పెరుగుతుంది. మీరిద్దరూ మీ ఇంటిని మంచి ప్రపంచంగా మార్చడానికి ప్రయత్నిస్తారు. ఈ కాలంలో వ్యాపార అభివృద్ధికి అద్భుతమైన అవకాశాలు ఉంటాయి కానీ బృహస్పతి మరియు రాహువు కలిసి ఉన్నందున వీరు మీ ప్రతిష్టకు హాని కలిగించవచ్చును కొంత జాగ్రత్త పాటించాలి. ఆర్థిక నష్టాన్ని కలిగించవచ్చు కాబట్టి మీరు ఎటువంటి విలోమ ప్రణాళికలను అనుసరించకుండా ఉండాలి. రాహువు ఆరవ ఇంట్లోకి ప్రవేశించిన అక్టోబర్ తర్వాత మీరు మీ విరోధులపై విజయం సాధిస్తారు. బృహస్పతి ఏడవ ఇంట్లో ఉండటం వల్ల మీ దాంపత్య మరియు వృత్తిపరమైన అంశాలు రెండూ అభివృద్ధి చెందుతాయి. అనుకూలమైన శుభ ఫలితాల కొరకు నవగ్రహ స్తోత్రం పాటించాలి, పశు, పక్ష్యాదులకు త్రాగడానికి నీళ్ళను ఏర్పాటు చేయండి శుభం కలుగుతుంది.

వృశ్చికరాశి :-ఆదాయం:-8,
వ్యయం:-14,,రాజపూజ్యం:-4,అవమానం:-5, (Scorpio)
విశాఖ 4 వ పాదం, అనురాధ, జ్యేష్ఠ నక్షత్రాల వారికి :-

2023 సం. రంలో శని మూడవ మరియు ఐదవ గృహాలలో ఉండటం వలన కొత్త సంవత్సరం అదృష్టవంతంగా ఉంటుందని సూచిస్తుంది వ్యాపారంలో రిస్క్ తీసుకోవడానికి మరియు మీ వ్యాపారాన్ని ముందుకు తీసుకెళ్లడానికి మిమ్మల్ని ప్రోత్సహిస్తుంది. బృహస్పతి మీ స్వంత ప్రయత్నాల ద్వారా అత్యుత్తమ ఆర్థిక విజయాన్ని సాధించడానికి మిమ్మల్ని బలపరుస్తుంది. మీరు ఒక విద్యార్థిగా మీ కోసం సానుకూల ఖ్యాతిని ఏర్పరచుకోగలుగుతారు. మీ మనస్సు విద్య వైపు మొగ్గు చూపుతుంది. మీరు మీ పిల్లల పురోగతి గురించి శుభవార్త కూడా అందుకుంటారు. మీ ప్రేమ సంబంధాన్ని బలోపేతం అవుతుంది, ఆ వ్యక్తితో మిమ్మల్ని మరింత ప్రేమలో పడేలా చేస్తుంది. సంవత్సరం మొదటి సగం మీకు చాలా అదృష్టంగా ఉంటుంది ఎందుకంటే మీకు అద్భుతమైన సందర్భాలు ఉంటాయి. జనవరి 17 న శని నాల్గవ ఇంట్లోకి ప్రవేశించిన తర్వాత ఐదింటి అవకాశాలు ఉన్నాయి. ఏప్రిల్ 22 న బృహస్పతి ఆరవ ఇంట్లో రాహువు మరియు సూర్యుని కలయికలో ఉంటాడు కాబట్టి ఈ సమయంలో మీరు మీ కడుపులో సమస్యలు, ఊబకాయం, కొలెస్ట్రాల్ పెరుగుదల మరియు ఏదో ఒక ఆనారోగ్య సమస్యలను అనుభవించవచ్చు. అక్టోబరు 30 తర్వాత రాహువు ఐదవ ఇంట్లోకి ప్రవేశించినప్పుడు బృహస్పతి ఆరవ ఇంట్లో ఉండడం వలన కొంత సమస్య ఉపశమనం లభిస్తుంది. విదేశాలకు వెళ్ళాలనుకునే వారికి అవకాశాలు అనుకూలిస్తాయి. గోచారరీత్య అర్ధాష్ట శని ప్రభావం ప్రారంభం కాబోతున్నది. గోమాతకు గ్రాసం పెట్టండి, పశు, పక్ష్యాదులకు త్రాగడానికి నీళ్ళను ఏర్పాటు చేయండి శుభం కలుగుతుంది.

ధనుస్సురాశి:-ఆదాయం:-11,
వ్యయం:-5,,రాజపూజ్యం:-7,అవమానం:-5, (Sagittarius)
మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 వ పాదం వారికి :-

2023 సం. రంలో శని రెండవ ఇంట్లో ఉండటం వలన అనుకూలంగా ఉంటుంది. జనవరి 17 న శని మూడవ ఇంటి ప్రవేశం వలన ఇది మీ ధైర్యం మరియు బలాన్ని మెరుగుపరుస్తుంది. మీరు విదేశాలకు మరియు దూరప్రాంతాలకు ప్రయాణించే అవకాశం ఉంటుంది. మీ స్వంత ప్రయత్నాలు అద్భుతమైన విజయానికి దారి తీస్తాయి. మార్చి 28 మరియు ఏప్రిల్ 27 బృహస్పతి స్థితి కారణంగా కొన్ని ఉద్యోగ ఆటంకాలు ఏర్పడవచ్చు మరియు మీరు ఆరోగ్య సంబంధిత సమస్యలను నుండి జాగ్రత్తలు వహించాలి. బృహస్పతి రాహువుతో బదవ ఇంట్లోకి ప్రవేశించి గురు చండాల దోషాన్ని సృష్టిస్తాడు. ప్రేమ సంబంధాలలో అవాంతరాలు చోటుచేసుకొనవచ్చును. మీరు ఒకరితో ఒకరు సమస్యలను ఎదుర్కొంటారు. భౌతిక సమస్య కూడా ఉండవచ్చు మరియు సమస్యాత్మకంగా ఉండవచ్చు. మీ పిల్లలతో సమస్యలు కూడా సంభవించవచ్చు మీతో వారి పరస్పర చర్యను ప్రభావితం చేయవచ్చు. మీరు పిల్లల పట్ల శ్రద్ధ చూపాలి వారి సంస్థ / విద్య మరియు ఆతని ఆరోగ్యం గురించి తప్పనిసరిగా తెలుసుకోవాలి, తప్పుడు ఆలోచలతో కానీ సలహాలతో కానీ చెడు నిర్ణయాలు తీసుకుంటే అది మిమ్మల్ని కూడా ప్రమాదంలో పడేస్తుంది. మిగితా విషయంలో మాత్రం మీకు అనుకూలంగా మరియు సంపన్నంగా ఉంటుంది, ఆర్థికంగా మీరు ఈ సమయంలో పురోగతి సాధిస్తారు. మీరు శారీరకంగా ఆరోగ్యంగా ఉంటారు. మరిన్ని అనుకూలమైన శుభ ఫలితాల కొరకు మృత్యుంజయ జపం చేయడం మంచిది. పశు, పక్ష్యాదులకు త్రాగడానికి నీళ్ళను ఏర్పాటు చేయండి శుభం కలుగుతుంది.

మకరరాశి :-ఆదాయం:-14వ్యయం:-14,
రాజపూజ్యం:-3,,అవమానం:-1,
(Capricorn) ఉత్తరాషాఢ, 2, 3, 4 పాదాలు,
శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాల వారికి :-

2023 సం. రంలో ఉత్తమ ఫలితాలను అందించే సంవత్సరంగా కనబడుతుంది. శని రెండవ ఇంట స్థితిని బట్టి ఆర్థిక స్థితిని అనుకూలంగా మలుస్తుంది. మీ కుటుంబం విస్తరిస్తుంది, మీరు ఆర్థికంగా లాభపడతారు, మీరు ఆస్తి కొనుగోలు మరియు అమ్మకం నుండి లాభం పొందుతారు మరియు మీరు భూమిని కొనుగోలు చేయడం లేదా ఇంటిని నిర్మించడంలో కూడా విజయం సాధిస్తారు. మీ మంచి ఆర్థిక స్థితి మిమ్మల్ని అనేక పనులను చేయడానికి అనుకూలంగా సహకరిస్తుంది, మీ విశ్వాసాన్ని పెంచుతుంది. ఐదవ ఇంటికి అధిపతి అయిన శుక్రుడు ఏప్రిల్ 2 నుండి మే 2 వరకు ఐదవ ఇంట్లో ఉంటాడు. శుక్రుడు మీ ఐదవ ఇంటిని పరిపాలిస్తున్నందున ఈ సమయం పిల్లలకు మరియు మీరు విద్యార్థులు అయితే మీ విద్యా పనితీరుకు కూడా మంచిది. ఏప్రిల్‌లో బృహస్పతి నాల్గవ ఇంట్లోకి ప్రవేశించినప్పుడు రాహువు కూడా ఉన్నందున ఇంట్లో కొంత వివాదం ఉండవచ్చు. నవంబర్ 3 మరియు డిసెంబర్ 25 మధ్య మీ ఆత్మవిశ్వాసం క్షీణించే అవకాశం ఉన్నప్పటికీ మీరు అదృష్టమైన కెరీర్ విజయాన్ని సాధించే మంచి అవకాశం ఉంది. ఇతర గ్రహాల ప్రభావం దీనికి కారణం. అనుకూలమైన శుభ ఫలితాల కొరకు ప్రతీ రోజూ రావి చెట్టుకు 'ఓం నమో భగవతే వాసుదేవాయ' అని స్మరిస్తూ 11 ప్రదక్షిణలు చేయండి, పశు, పక్ష్యాదులకు త్రాగడానికి నీళ్ళను ఏర్పాటు చేయండి శుభం కలుగుతుంది.

కుంభరాశి :-ఆదాయం:-14వ్యయం:-14,
రాజపూజ్యం:-6,,అవమానం:-1,
(Aquarius) ధనిష్ఠ 3, 4 పాదాలు,
శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పాదాల వారికి :-

2023 సం. రంలో కొత్త పురోభివృద్ధి చేకూరుతుంది. సంవత్సరం ప్రారంభంలో మీరు సమస్యలను నివారిస్తుంది. ఖర్చులు అదుపులో ఉంచుకోవాలి. జనవరి 17 న స్వంత రాశిలోకి శని ప్రవేశం మీకు చాలా సానుకూలమైన వాతావరణం తెస్తుంది. మీరు ఆర్థిక స్థిరత్వాన్ని పొందగలుగుతారు. మీకు విదేశీ వాణిజ్యంతో సంబంధాలు మరియు మంచి విదేశీ పరిచయాలు కూడా ఉంటాయి. మీరు క్రమశిక్షణను కొనసాగించడం ద్వారా పని రంగంలో అనుకూలంగా ఉంటుంది. కొత్త వ్యాపార ఒప్పందాలు చేయబడతాయి. కొత్త వ్యక్తులను కలుస్తారు. మీరు మీ వివాహ బంధంలో ఒత్తిడిని తగ్గించడానికి స్వీయ నియంత్రణను కొనసాగించడానికి ఒక ముఖ్యమైన కదలికను మరియు పనిని చేస్తారు. ఏప్రిల్ నెలలో బృహస్పతి స్థితి వలన పొదరులు మరియు సోదరీమణులు ఇతర ప్రాంతాలలో శారీరక ఇబ్బందులను ఎదుర్కొనే సూచనలు గోచరిస్తున్నాయి. మీ ధైర్యం మరియు బలం పెరిగికొద్ది స్వల్ప దూర ప్రయాణాలకు మరియు కొన్ని మతపరమైన ప్రయాణాలకు ఎక్కువ అవకాశాలు ఉంటాయి. మీకు ప్రాంతత మరియు విశ్రాంతిని అందించి మీ మానసిక ఒత్తిడిని దూరం చేసే వారు కూడా ఉంటారు. ఏప్రిల్ మరియు మే మధ్య కుటుంబ సామరస్యం మెరుగుపడుతుంది. కొత్త వాహనాన్ని పొందే అవకాశం ఖర్చులు తగ్గుముఖం పడతాయి. ఆర్థిక పరిస్థితి చక్కగా ఉంటుంది. ఏలినాటి శని రెండవ అంశం నడుస్తున్నందున మరిన్ని అనుకూలమైన శుభ ఫలితాల కొరకు గోమాత సమేత ఐశ్వర్య కాళీ అమ్మవారి పటానికి ఎర్రని పూలతో పూజించండి, పశు, పక్ష్యాదులకు త్రాగడానికి నీళ్ళను ఏర్పాటు చేయండి శుభం కలుగుతుంది.

మీన రాశి:-ఆదాయం:-11,వ్యయం:-5
రాజపూజ్యం:-2,,అవమానం:-4
(Pices) పూర్వాభాద్ర 4 వ పాదం,
ఉత్తరాభాద్ర, రేవతి వారికి :-

2023 సం. రంలో బృహస్పతి స్వంత రాశిలో ఉండి ప్రతి సమస్య నుండి మిమ్మల్ని రక్షిస్తాడు కాబట్టి సంవత్సరం ప్రారంభం చాలా అనుకూలంగా ఉంటుంది. ఏదేమైనా 2023 సంవత్సరం మీనరాశి వారికి హెచ్చు తగ్గులుగా కొన్ని ఒడిదుడుకులను అధిగమించాల్సి ఉంటుంది. ఆధ్యాత్మిక చింతనతో ఉండే మీకు నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని ఇస్తుంది. మీరు అనేక ముఖ్యమైన సమస్యలను పరిష్కరించడానికి మీ జ్ఞానాన్ని వినియోగించండి. అది మీ కెరీర్ అయినా మీ వ్యక్తిగత జీవితం అయినా, మీ పిల్లలతో సంబంధం ఉన్న ఏదైనా అయినా లేదా విధి యొక్క హస్తం అయినా మీరు ఈ ప్రయత్నాలన్నింటిలో విజయం సాధిస్తారు. జనవరి 17న శని పదకొండవ ఇంట్లోకి ప్రవేశం వలన ఈ సమయంలో పాదాలకు గాయాలు, పాదాల నొప్పి, కంటి నొప్పి, కళ్లలో నీరు కారడం మరియు అధిక నిద్ర, ఊహించని ఖర్చులు మరియు శారీరక సమస్యలతో కూడి ఉంటుంది. జాగ్రత్త వహించడం చాలా కీలకం. రాశికి అధిపతి అయిన బృహస్పతి ఏప్రిల్ 22న రెండవ ఇంట్లోకి ప్రవేశించి రాహువుతో కలిసిపోతాడు. మే మరియు ఆగస్టు మధ్య మీరు ముఖ్యంగా గురు చండాల దోష ప్రభావాలను అనుభవిస్తారు ఇది ఆరోగ్య సంబంధిత సమస్యల పెరుగుదల, మీ కుటుంబంలో కొంత ఉద్రిక్త మరియు కుటుంబ వివాదాలలో గణనీయమైన పెరుగుదలను కలిగిస్తుంది. మీరు పూర్వీకుల వ్యాపారం చేస్తుంటే మీరు తెలివిగా ప్రవర్తించాలి. ఈ సమయంలో కొన్ని సమస్యలు ఉత్పన్నం కావచ్చును. రాహువు అక్టోబరు 30న మీ రాశిలోకి ప్రవేశించి గురు ద్వితీయ స్థానములో ఒంటరిగా ఉన్నప్పుడు ఆర్థిక పురోభివృద్ధి కుటుంబ సమస్యలకు ముగింపు కనబడుతుంది. ఉపశమనం, ఆరోగ్య సమస్యలు తగ్గుముఖం పడతాయి. అనుకూలమైన శుభ ఫలితాల కొరకు సూర్య దేవుని ఆరాధన చేయండి,

ప్రముఖుల తాకిడితో కిక్కిరిసిన ఎంవిఆర్ కార్యాలయం

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): నూతన సంవత్సర వేడుకలలో భాగంగా ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వర రావు (ఎం వి ఆర్)ను సోమవారం పట్టణంలోని నర్సింగరావు పేటలో గల ప్రధాన కార్యాలయంలో ఎంవిఆర్‌ను కలిసేందుకు జిల్లా నలుమూలల నుంచి ప్రముఖులు, అభిమానులు, శ్రేయోభిలాషులు విచ్చేశారు. వీరితో పాటు మహిళలు, దివ్యాంగులు, పలు రాజకీయ పార్టీ నాయకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సంఘ నాయకులు, గ్రామ కమిటీల పెద్దలతో పాటు స్థానికులందరూ ఎంవిఆర్‌ను కలిసిన వారిలో ఉన్నారు. వీరందరి రాకతో కార్యాలయం చుట్టుప్రక్కల ప్రాంతమంతా సందడిగా మారింది. వీరందరినీ ఆప్యాయంగా పలకరించి యోగ క్షేమాలు ఆడిగి తెలుసుకున్నారు ఎంవిఆర్. ముఖ్యంగా కార్మికులు, దివ్యాంగులను పేరుపేరునా పలకరించి తేనీటి విందును అందించి వారితో మాట్లాడుతూ ఎం వి ఆర్ ఫొటోలు దిగారు. ఈ మేరకు విచ్చేసిన వారందరూ ముత్యాల వెంకటేశ్వరరావు తాలూకా వ్యక్తిత్వాన్ని, అభిమానాన్ని చూసి ఆనంద వ్యక్తం చేశారు. ఇటువంటి వ్యక్తి రాజకీయాల్లో వస్తే మా జీవితాలు ఎంతో బాగుపడతాయని ఆకాంక్షించారు. సంజు బాబు సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వచ్చిన వారికి అల్పాహారం స్వీకరించారు. తేనేటిని అందించేందుకు ఎం.వి.ఆర్ సేవాసభ్యులు, యువసేన సభ్యులు, సంజుబాబు టీం తదితరులు ఉత్సాహంగా వ్యవహరించారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

మంత్రి బొత్స సత్యనారాయణను కలిసిన జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు

విజయనగరం: జిల్లాలో నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ తన నివాసంలో జరిగిన కొత్త సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి,ఎస్పీ దీపికా పాటిల్, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, అసిస్టెంట్ కలెక్టర్ వెంకట త్రివినాగ్, డిఆర్వో ఎస్.డి. అనిత, ఆర్డీవో ఎంవి. సూర్య కళ, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, మంత్రిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో మంత్రి బొత్సతో పాటు ఆయన సతీమణి, మాజీ ఎంపీ బొత్స బొత్స ఝాన్సీ లక్ష్మి, ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్‌లో

జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైస్ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. వైస్‌చైర్మన్ శ్రీనివాస రావుకు పలువురు జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, ఎంపీడీఓలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో జడ్పీ సీఈవో కె.రాజ్‌కుమార్, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

కలెక్టరేట్లో నూతన సంవత్సర వేడుకలు

కలెక్టరేట్లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా కలెక్టర్ నాగలక్ష్మికి జిల్లా అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, వివిధ రంగాల, పెద్ద ఎత్తున అసోసియేషన్ల ప్రతినిధులు కలెక్టర్ ఛాంబర్‌లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అభివృద్ధికి ప్రతి అధికారీ శాఖా పరంగా తమ వంతు కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ నాగలక్ష్మి కోరారు.

జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ తన చాంబర్లో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఆయనకు జిల్లా అధికారులు, సిబ్బంది, అసోసియేషన్ ప్రతినిధులు నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలియజేశారు.

కలెక్టరేట్లో జరిగిన ఈ వేడుకల్లో జిల్లా రెవెన్యూ అధికారి అనిత, ఆర్డీవోలు, ప్రత్యేక ఉప కలెక్టర్లు, ఇతర అధికారులు, రెవెన్యూ అసోసియేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య బాలరాముని అక్షింతలు మరియు కరపత్రముల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సోమవారం జోడుగుళ్లపాలెం ప్రాంతంలో అయోధ్య బాల రాముని స్పర్శ అక్షింతల పంపిణీ కార్యక్రమం జరిగింది. బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు ఉమ్మిడి సుజాత రాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ విశాఖపట్నం పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి మాట్లాడుతూ శతాబ్దాల నాటి హిందువుల కల అయోధ్యలో నిర్మింపబడుతున్న భవ్య రామమందిరం ప్రారంభోత్సవం రూపంలో ఈనెల 22వ తేదీన నెరవేరుతుందని అన్నారు. ఈ నెల 22వ తేదీన జరుగనున్న బాలరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్టాపన కార్యక్రమంలో దేశ విదేశాల నుండి ప్రపంచవ్యాప్తంగా ఉన్న రామభక్తులు విచ్చేయనున్నారని, అందుకోసం అయోధ్య బాలరాముని స్పర్శ అక్షింతలను రామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్టు వారి ఆధ్వర్యంలో సంఘ్ పరివారేకు సంబంధించిన రాష్ట్రీయ స్వయం సేవక్ మరియు విశ్వ హిందూ పరిషత్ కు చెందిన స్వయం సేవకులు అయోధ్య రాముని స్పర్శ అక్షింతలను ప్రతి ఇంటికి అందజేస్తున్నారని, ఆ అక్షింతలతో పాటు ఈనెల 22 వ తేదీన జరుగబోవు బాల రాముని ప్రతిష్ట కార్యక్రమానికి ఆహ్వాన పత్రిక, ఆలయం యొక్క విశిష్టతను తెలియజేసే కర పత్రము కూడా అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ అక్షింతల పంపిణీ కార్యక్రమంలో హిందూ బంధువులందరూ పాల్గొనాలని, బాల రాముని విగ్రహ ప్రతిష్ట జరిగే ఈనెల 22 వ తేదీన ప్రజలందరూ వారి ఇంటిముందు దీపాలను వెలిగించాలని, అదేవిధంగా వారికి అందిన అక్షింతలను వారి శిరస్సుపై వేసుకోవాలని రవీంద్ర కోరారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరంగం ధనేశ్వర రావు, బీజేపీ 9వ వార్డు అధ్యక్షులు ఉమ్మిడి పోలరాజు తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని తన క్యాంపు కార్యాలయంలో ఉద్యోగులతో కలిసి మొక్క నాటుతున్న జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్
విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్)

Welcome
SIKHARAM ART THEATRES
HYDERABAD. Regd. No. 416/18

Indian Soul
SWAMY VIVEKANANDA
161th Jayanthi Celebrations
Presenting

SWAMY VIVEKANANDA VISISTA PURASKAR
Swamy Vivekananda Statue Presentation
11-01-2024, on Thursday at 6.00 pm
Venue : KALASUBBA RAO KALAVEDIKA, Sri Thyagaraya Ganasabha, Chikkadpally, Hyd.
Nominations are Invited in the Fields of
Social Service - Corona Warriors - Education - NGO's
Art & CulturePolitical - Music - Dance - Instrumental
Devotional - Jyotishya - Achaka Purohith - Vasthu
Business Field & Other Activities
Last Date for Registration 05-01-2024
G. Krishna
Founder Secretary
9494523562

మెగా బ్రాహ్మణ వివాహ వేదిక
తెలుగు బ్రాహ్మణ వధూవరుల
వివాహ పరిచయ కార్యక్రమం
విశాఖ సమాచారమ్ దినపత్రిక కార్యాలయం
9-3-16, పిఠాపురం కోలనీ, (కృష్ణా కాలేజ్ జంక్షన్, మెయిన్‌రోడ్డు) విశాఖపట్నం-530003

తేది : 21-01-2024, (ఆదివారం)
సమయం : మధ్యాహ్నం గం. 2.00 ల నుండి సాయంత్రం గం. 5.00 వరకు.
శ్రీకాకుళం నుండి విజయవాడ వరకు, హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగుళూరు, పూణే వంటి ప్రముఖ నగరాలలో పనిచేస్తున్న సుమారు 500 మంది వధూవరుల వివరములతో...
రిజిస్ట్రేషన్ మరియు వివరముల కొరకు
జనహిత మ్యాట్రిమొనీ
9393949345, 8074541283
Compli

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Pardwada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676